మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 185 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad



## హైడ్రా పేరుతో బెదిరింపులపై కఠిన చర్యలు

- వసూళ్లకు పాల్పడితే నేరుగా జైలుకే పంపిస్తాం
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ తీవ్రంగా హెచ్చరిక
- అమీన్‌పూర్‌లో బెదిరింపులకు పాల్పడ్డ వ్యక్తి అరెస్ట్





హైదరాబాద్, (ప్రజా మంటలు): హైడ్రా పేరుతో బెదిరింపులు, వసూళ్లకు పాల్పడితే జైలుకు పంపిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. సామాజిక కార్యకర్తల ముసుగులో బిల్డర్లను బెదిరిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. హైడ్రాలో ఉన్నతాధికారులతో పరిచయాలు ఉన్నట్లు బెదిరిస్తున్నారని చెప్పారు. తమ విభాగాన్ని నీరుగార్చే ప్రయత్నాలు, తప్పుదోవ పట్టించేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. హైడ్రా పేరుతో డబ్బు కావాలని ఒత్తిడి చేస్తే స్థానిక పోలీస్‌స్టేషన్, ఏసీబీకి ఫిర్యాదు చేయాలని రంగనాథ్ సూచించారు. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో డబ్బు వసూళ్లకు పాల్పడిన విప్లవ్‌ను పోలీసులు అరెస్ట్ చేసినట్లు చెప్పారు. సోషల్ వర్కర్ ముసుగులో హైడ్రా పేరు చెప్పి రూ. 20 లక్షలు ఇవ్వాలని బిల్డర్లను డిమాండ్ చేసిన వ్యక్తిపై అమీన్‌పూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో సాయివిల్లాస్ రోడ్డులో ఎంసీఆర్ఓ ప్రాజెక్ట్ పేరుతో జూబ్లీహిల్స్ కు చెందిన బిల్డర్లు వాడల రాజేంద్రనాథ్, మంజునాథ్‌రెడ్డి అపార్ట్‌మెంట్ నిర్మిస్తున్నారు. అన్ని రకాల అనుమతులు ఉన్నప్పటికీ, అపార్ట్‌మెంట్ పెద్దచెరువు నాలా బఫర్‌జోన్ పరిధిలోకి వస్తుందని, అదే కాలనీలో అద్దెకు ఉండే ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ బండ్ల విప్లవ్‌సిన్హా కొంతకాలంగా వేధింపులకు గురిచేస్తున్నాడు. ప్లాట్లు చూసేందుకు వచ్చే కస్టమర్లకు తప్పుడు సమాచారం ఇస్తున్నాడు. సామాజిక కార్యకర్తగా చెప్పుకునే ఆయన పలు ప్రభుత్వ శాఖలకు పదేపదే ఫిర్యాదులు చేస్తున్నాడు. ఇటీవల ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రాను అడ్డం పెట్టుకుని పెద్ద ఎత్తున ఫిర్యాదులు చేయడం ప్రారంభించాడు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ పలుమార్లు అమీన్‌పూర్‌లో పర్యటించిన సందర్భంలో తంచన్‌గా ప్రత్యక్షమై ఆయనతో ఫొటోలు తీయించుకున్నాడు. గత నెలలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ వచ్చిన మరుసటి రోజు బిల్డర్లు రాజేంద్రనాథ్‌రెడ్డి, మంజునాథ్‌రెడ్డి లను అశోక్‌నగర్ పిస్తాహౌజ్ వద్దకు పిలిపించి, తనకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ చాలా దగ్గర అని ఫొటోలు చూపించి బెదిరించాడు. అపార్ట్‌మెంట్ కూల్చకుండా ఉండాలంటే తనకు రూ.20 లక్షలు ముట్టచెప్పాలని లేదంటే, పత్రికల్లో వార్తలు రాయించి కూల్చివేయిస్తానన్నాడు. మరోమారు గచ్చిబౌలి ఆఫ్రికన్ కాఫీ హౌజ్ వద్దకు పిలిపించి తక్షణం ఎంతోకొంత డబ్బు ఇవ్వాలని, లేదంటే కూల్చడం ఖాయమని తీవ్రంగా బెదిరించాడు. హైడ్రా కమిషనర్‌తో పాటు గతంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర రాజనర్సింహాతో దిగిన ఫొటోలను చూపించి బ్లాక్‌మెయిల్ చేయడంతో బిల్డర్లు కంగుతిన్నారు. ఇతడి వేధింపులు భరించలేక బాధితులు అమీన్‌పూర్ పోలీసస్టేషన్‌లో మంగళవారం ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అమీన్‌పూర్ ఎస్ఐ టి.విజయరావు తెలిపారు.



## మేడారం అడవుల్లో టోర్నడోల బీభత్సం

### 50 వేలకు పైగా చెట్లు నేలమట్టం

ములుగు,సెప్టెంబర్4 (ప్రజా మంటలు): మేడారం అడవుల్లో సుడిగాలి బీభత్సం సృష్టించింది. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం అడవుల్లో భారీ వృక్షాలు నేలమట్టమయ్యాయి. 200 హెక్టార్లలో విస్తరించి ఉన్న ఈ అడవుల్లో పెద్ద ఎత్తున గాలిదుమారం, సుడిగాలులు బీభత్సం సృష్టించడంతో మహావృక్షాలు కిందకూలాయి. ఒకే చోట మూడు కిలోమీటర్ల విస్తీర్ణంలో 50 వేలకు పైగా చెట్లు నేలమట్ట మయ్యాయి. ఈ నెల 1వ తేదీన పరిశీలనకు వెళ్లిన అధికారులు సుడిగాలి బీభత్సానికి చెట్లు కూలడం చూసి స్థానికులు ఉలిక్కిపడ్డారు. టోర్నడోల కారణంగానే ఈ చెట్లు కూలి ఉంటాయని అధికారులు అంచనా వేస్తున్నారు. భారీ వృక్షాలు కూడా నేలకు ఒరగడాన్ని బట్టి కనీసం గంటలకు 120 కిలోమీటర్ల వేగంతో గాలులు వచ్చి ఉంటాయని తెలిపారు. అయితే 50 వేలకు పైగా చెట్లు కూలిపోవడంపై సమగ్ర విచారణ జరుపుతున్నామని అటవీ శాఖ అధికారులు వెల్లడించారు.

## కన్నీరు మిగిల్చిన మున్నేరు

- జోరుగా సహాయక చర్యలు - బురద తొలగింపులో నిమగ్నమైన యంత్రాంగం



ఖమ్మం (ప్రజా మంటలు): ఎవరిని కదిపినా ఒకటే వ్యథ.. అందరిదీ ఒకటే గాథ. ఇదీ ఖమ్మంలోని మున్నేరు ముంపు బాధితుల పరిస్థితి. ఊహించని విధంగా వరద సృష్టించిన ప్రళయం ఎంతో మందిని నిరాశ్రయుల్ని చేసింది. ఏ కాలనీ చూసినా వరద మిగిల్చిన గాయాలే కనిపిస్తున్నాయి. వరద తగ్గడంతో తమ ఇళ్లకు చేరుకుంటున్న ప్రజలు జరిగిన నష్టం చూసి కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఖమ్మంలో మున్నేరు ముంపు బాధితుల గోడు అత్యంత దయనీయంగా మారింది. ఏ కాలనీ చూసినా వరద మిగిల్చిన గాయాలే కనిపిస్తున్నాయి. ఎవరిని కదిలించినా కన్నీటి గాథలే వినిపిస్తున్నాయి. వరద తగ్గడంతో ఇళ్లకు చేరుకుంటున్న ప్రజలు సర్వం కోల్పోయామని బోరుమంటున్నారు. నాలుగురోజులుగా అంధకారంలోనే మగ్గుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్నేరు ఉగ్రరూపంతో ముంపు బారిన పడిన ఖమ్మంలోని కాలనీలు ఇంకా తేరుకోలేదు. ఖమ్మం నగరంలోని 15కాలనీలు, గ్రామీణ మండలంలోని 5 నుంచి 8కాలనీలు ఒక్కసారిగా మిగతా 2లో..

## పాలీట్రిక్స్

చెరపట్టిన చెరువుల
విముక్తికి మోక్షం ,
ఆటంకాలెన్ని ఉన్న
చేధించుట పరోక్షం!

అక్రమార్కుల ఆటలకు
చెల్లుచీటి కానుందా ,
భాగ్య నగర చరిత్రకు
కొత్తబాట అవనుందా?!

- న్యాలకంటి నారాయణ
9346200066

## రెజ్లర్లను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాహుల్

- లోక్‌సభ ప్రతిపక్షనేతతో భేటి అయిన స్టార్ రెజ్లర్లు



న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): అధిక బరువు కారణంగా అనర్హత వేటు పడటంతో స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ ఒలింపిక్స్ కల చెదిరింది. అనంతరం భారమైన హృదయంతో కుస్తీకి వీడ్కోలు పలికింది.దీంతో ఆమె భవిష్యత్తు ప్రయాణం ఏంటనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈక్రమంలోనే ఆమె ప్రత్యక్ష రాజకీయాల్లోకి రానున్నారంటూ గత కొంతకాలంగా జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలోనే తాజాగా ఆమె కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తో సమావేశమవడం ఈ ఊహాగానాలకు మరింత బలాన్నిచ్చినట్లయ్యింది. బుధవారం ఉదయం రెజ్లర్లు వినేశ్ ఫొగాట్, బజ్‌రంగ్ పునియా కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో భేటీ అయ్యారు. ఆ ఫొటోను కాంగ్రెస్ పార్టీ తమ 'ఎక్స్' ఖాతాలో షేర్ చేసింది. రాహుల్‌ను వీరు ఎందుకు కలిశారన్న దానిపై స్పష్టత లేనప్పటికీ.. హరియాణా అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్నవేళ ఈ పరిణామాలు ఆసక్తి రేపుతున్నాయి. ఎన్నికల్లో ఫొగాట్, పునియా పోటీ ఖాయమే అనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. వినేశ్ ఫొగాట్ కాంగ్రెస్‌లో చేరే అవకాశాలున్నాయని గత కొంతకాలంగా వార్తలు వినిపిస్తున్నాయి. అందుకు తగ్గట్లుగానే ఇటీవల ఆమె ఒలింపిక్స్ ముగించుకొని స్వదేశానికిచేరుకున్న సమయంలో.. ఎయిర్‌పోర్టు వద్ద కాంగ్రెస్ ఎంపీ దీపిందర్ హుడా ఆమెకు స్వాగతం పలకడం ప్రాధాన్యం సంతరించుకుంది. అంతకుముందు కూడా వినేశ్‌ను రాజ్యసభకు పంపాలంటూ కొంతమంది కాంగ్రెస్ నేతలు అభిప్రాయం మిగతా 2లో..

## నిర్ణీత ప్రొఫార్మాలో నష్టం వివరాలు పంపండి

- అందుబాటులో 1345 కోట్ల ఎస్‌డీఆర్‌ఎఫ్ నిధులు
- సీఎస్‌కు కేంద్ర హోంశాఖ లేఖ

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి కేంద్ర హోంశాఖ లేఖ రాసింది. తెలంగాణలో వరద నష్టం వివరాలు నిర్ణీత ఫార్మాట్లో తక్షణమే పంపాలని కేంద్ర హోమ్ శాఖ సూచించింది. 1345 కోట్ల రూపాయల ఎస్‌డీఆర్‌ఎఫ్ నిధులు ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం వద్ద అందుబాటులో ఉన్నాయని కేంద్రం వెల్లడించింది. వరదల్లో సాయం చేసినందుకు ఇప్పటికే 12 ఎన్‌డీఆర్‌ఎఫ్ దళాలు, రెండు హెలికాప్టర్లు పంపించినట్లు కేంద్ర హోం శాఖ వెల్లడించింది. ఎస్డీఆర్‌ఎఫ్ నిధికి కేంద్రం వాటా నిధుల విడుదలకు తక్షణమే వివరాలు పంపాలని కేంద్రం ఆదేశించింది. జూన్‌లో 208 కోట్ల రూపాయల విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి వినతి రాలేదని ఈ సందర్భంగా కేంద్రం తెలిపింది. ఇది వరకు ఖర్చు చేసిన వాటి యుటీలైజేషన్ సర్టిఫికెట్స్, వరద నష్టం వివరాలు పంపాలని కోరింది. వరద నష్టం వివరాలను ఎప్పటికప్పుడు రోజువారిగా పంపాలని తెలంగాణ ప్రభుత్వం ప్రధాన కార్యదర్శికి రాసిన లేఖలో కేంద్ర హోంశాఖ కోరింది.




## అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం

### ముగ్గురు హైదరాబాదీల దుర్మరణం

హైదరాబాద్, (ప్రజా మంటలు): అమెరికాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు హైదరాబాద్ వాసులు మరణించారు. టెక్సాస్ రాష్ట్రంలోని అన్నాలోని రోడ్డు నంబర్ 75లో శుక్రవారం వరుసగా 5 వాహనాలు ఒకదానికొకటి అతి వేగంతో ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో నలుగురు భారతీయులు దుర్మరణం చెందారు. మృతులను హైదరాబాద్‌కు చెందిన ఓరంపాటి ఆర్యన్ రఘునాథ్, ఫారూక్ షేక్, పాలచర్ల లోకేశ్, తమిళనాడుకు చెందిన దర్శిని వాసుదేవన్‌గా గుర్తించామని అక్కడి అధికారులు వెల్లడించారు. కాల్‌పూలింగ్ ద్వారా ఈ నలుగురు బెన్‌టోన్‌విలెలె ప్రాంతానికి వెళ్లేందుకు ఒకే వాహనంలో ఎక్కారని తెలిపారు. వీరు ప్రయాణిస్తున్న వాహనానికి మంటలు అంటుకోవడంతో బయటకు రాలేకపోయినట్లు తెలుస్తోంది.

## ప్రజా నాడి



## వరదలతో రైతులకు తీరని నష్టం

- వరద నష్టాన్ని అంచనా వేస్తున్నాం
- బాధితులను అందరినీ ఆదుకుంటున్నాం
- పలు ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి పొంగులేటి



ఖమ్మం,సెప్టెంబర్4 (ప్రజా మంటలు): వరద నష్టాన్ని అంచనా వేస్తున్నామని, రైతులకు తీవ్రంగా నష్టం జరిగిందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అందరినీ ఆదుకునే ప్రయత్నంలో ప్రభుత్వం ఉందని అన్నారు. ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్, నేలకొండపల్లి మండలాల్లోని వరద ప్రాంతాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. అతి భారీ వర్షాల కారణంగా తెలంగాణ రాష్ట్రంలో చాలా జిల్లాలు అతలాకుతలం అవుతున్నాయన్నారు. ఉమ్మడి ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాతో పాటు మహబూబాద్, ములుగు, నలగొండ జిల్లాల్లో భారీ నష్టం జరిగిందన్నారు. వాగులు, వంకలు పొరడం వల్ల రైతులకు అధిక నష్టం వాటిల్లిందని పొంగులేటి అన్నారు. అకస్మాత్తుగా వరదలు పెరిగిపోవడంతో ఇల్లు వదిలేసి కట్టుబట్టలతో ప్రజలు రోలడెక్కారన్నారు. ఇన్ని సంవత్సరాల్లో ఎప్పుడూ లేని విధంగా ఇంత ఉధృతంగా వర్షం వరదలు రాలేదన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని కృష్ణా, విజయవాడ వరద మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి

## కన్నీరు మిగిల్చిన మున్నేరు

విరుచుకుపడిన వరదతో పునరావాస కేంద్రాలకు తరలివెళ్లారు. వరద తగ్గడంతో ఇళ్లకు తరలివస్తున్న ప్రజలు జరిగిన నష్టం చూసి కన్నీటి పర్యంతమవుతున్నారు. వెంకటేశ్వర కాలనీ, పద్మావతినగర్, బొక్కలగడ్డ, మోతీనగర్, దంసులాపురం, మంచికంటినగర్‌లో మున్నేరు వరద తీరని నష్టం మిగిల్చింది. వరద మిగిల్చిన నష్టానికి కట్టుబట్టలతో మిగిలామని తల్లడిల్లిపోతున్నారు. గ్యాస్ సిలిండర్లు, మంచాలు, వస్తువులు మున్నేరు వరదార్పణ అయ్యాయని ఆవేదన చెందుతున్నారు. వీధులు, ఇళ్లల్లో అడుగుల మేర పేరుకుపోయిన బురదను చూసి బాధితులు అల్లాడిపోతున్నారు. ఏం చేయాలో తెలియక తల్లడిల్లిపోతున్నారు. కనీసం వండుకుని తినే పరిస్థితి లేదని అర్ధాకలితో అలమటిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్నేరు మిగిల్చిన కన్నీటితో ఎలా బతకాలని ప్రభావిత ప్రాంత ప్రజలు కన్నీటిపర్యంతమవుతున్నారు.వరద ఉధృతి తగ్గినప్పటికీ ముంపునకు గురైన కాలనీల్లో బురద మేటలు వేసి వెళ్లేందుకు కూడా ఇబ్బందికరంగా మారింది. కాలనీల మధ్య ఉన్న రోడ్లు, ప్రధాన రహదారికి వెళ్లేందుకు నిర్మించిన సీసీరోడ్లు కొట్టుకుపోయాయి. అంతర్గత రహదారులు కూడా పూర్తిగా దెబ్బతిని గుంతలు పడ్డాయి. అడుగు తీసి అడుగు వేసే పరిస్థితి లేని దుస్థితి నెలకొంది. పలు ఇళ్ల గోడలు కూలిపోయాయి. దీంతో పాటు వరదనీరు నిల్వ ఉండి దోమలు వంటివి కూడా వ్యాప్తి చెంది వ్యాధుల బారిన పడే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## రెజర్లను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాహుల్

వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. హరియాణా అసెంబ్లీ ఎన్నికల కు సంబంధించి కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ సోమవారం భేటీ అయ్యింది. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులపై చర్చ జరిపి 34 మందిని ఎంపిక చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. నేడో, రేపో అధికారికంగా అభ్యర్థుల జాబితాను ప్రకటించే అవకాశాలున్నాయి. ఈ సమయంలో పునియా-వినేశ్-రాహుల్ భేటీ జరగడం గమనార్హం. ఆమెను అసెంబ్లీ ఎన్నికల్లో నిలబెట్టాలని కాంగ్రెస్ యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇక, పునియాకు కూడా టికెట్ ఇచ్చే అవకాశాలున్నాయి. గత హరియాణా అసెంబ్లీ ఎన్నికలకు ముందు వినేశ్ సోదరి బబితా 2019లో భాజపా లో చేరిన సంగతి తెలిసిందే. ఆ ఏడాది జరిగిన ఎన్నికల్లో దాద్రి స్థానం నుంచి పోటీ చేసిన ఆమె.. ఓటమి పాలయ్యారు. త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి ఆమెకు కమలం పార్టీ టికెట్ ఇవ్వనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పుడు అదే స్థానం నుంచి వినేశ్‌ను దించాలని కాంగ్రెస్ ప్రణాళికలు రచిస్తున్నట్లు సమాచారం. ఇదే నిజమైతే ఈసారి హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఫొగాట్ సిస్టర్స్ పోరు దేశవ్యాప్తంగా ఆసక్తికరంగా మారనుంది. ఈ రాష్ట్రంలో అక్టోబరు 5న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

## వరదలతో రైతులకు తీరని నష్టం



ఖమ్మం జిల్లా నుంచి వెళుతుందని పొంగులేటి అన్నారు. వరదంతా పంట పొలాల్లో చేరి రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. రైతుల బాధ, ఆవేదన వర్ణాతీతమన్నారు. ప్రత్యక్షంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల ఇళ్లకు వెళ్లి మరీ నష్టం ఎంత మేర జరిగిందో ప్రత్యక్షంగా చూసి చలించిపోయారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన రైతులకు అండగా నిలవాలని ఆ దిశగా ప్రయత్నం చేస్తోందన్నారు. ప్రతి గ్రామంలో జరిగిన నష్టాన్ని ప్రత్యక్షంగా పరిశీలిస్తున్నామన్నారు. దీనిని జాతీయ విపత్తుగా కేంద్రం స్వీకరించి నష్టాన్ని అందజేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణకు రూ. 5438 కోట్లు అన్ని విధాలా నష్టం జరిగినట్లు కేంద్రానికి లేఖ ద్వారా తెలియజేశారని పొంగులేటి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కూడా సహకరించి నష్టాన్ని అందజేస్తుందని కోరుతున్నామని పొంగులేటి వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన నష్టానికి ఎలా చేయాలనుకుంటుందో కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో జరిగిన విపత్తు కూడా అలానే సహాయం అందించాలన్నారు. ఈ రాష్ట్రంలో నష్టం జరిగిన రైతులు, ప్రజలకి ఈ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అత్యవసరంగా కొంత సహాయంతో పాటు జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం ఆదుకుంటుందని పొంగులేటి తెలిపారు. ఈ వర్షానికి తడిసిన ధాన్యాన్ని సివిల్ సప్లై అధికారులు తీసుకొని ధాన్యానికి మద్దతు ధర ఇవ్వడం జరుగుతుందని భరోసా ఇచ్చారు. రైతులతో పాటు సామాన్య ప్రజానీకానికి ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని.. అవసరమైన సహాయాన్ని అందజేస్తుందని.. కాబట్టి ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దని పొంగులేటి తెలిపారు.

# 7న వినాయక చవితి..

## 17న మిలాద్ నబీ సెలవులు

## ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం

హైదరాబాద్, (ప్రజా మంటలు):

ఈ నెల వినాయక చవితి, మిలాద్ నబీ సందర్భంగా సెప్టెంబర్ 7, 17వ తేదీలను సెలవు దినాలుగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. అందుకు సంబంధించిన ఉత్తర్వులను బుధవారం ప్రభుత్వం జారీ చేసింది. గణెళిష్ చతుర్థి, మిలాద్ ఉన్ నబీ పండుగలకు పురస్కరించుకుని తెలంగాణ ప్రభుత్వం సెలవులు ప్రకటించింది. సెప్టెంబర్ 7వ తేదీ వినాయక చవితి. సెప్టెంబర్ 17వ తేదీ మిలాద్ ఉన్ నబీ నేపథ్యంలో సెలవులు ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. తెలంగాణలో సాధారణ సెలవుల క్యాలెండర్ ప్రకారం.. 7వ తేదీ గణెళిష్ చతుర్థి, సెప్టెంబర్ 16న మిలాద్ ఉన్ నబీకి సెలవులుగా గతంలో నిర్ణయించారు. కానీ నెలవంక దర్శనం తేదీని బట్టి మిలాద్ ఉన్ నబీ సెలవు దినం మార్చినట్లు తెలంగాణ ప్రభుత్వం వివరణ ఇచ్చింది. తొలుత నిర్ణయించిన 16వ తేదీన కాకుండా.. 17వ తేదీని మిలాద్ ఉన్ నబీ సెలవు దినంగా తాజాగా ప్రకటించింది. మరోవైపు సెప్టెంబర్ 7వ తేదీన వినాయక చవితి నవరాత్రులు ప్రారంభం కానున్నాయి. సెప్టెంబర్ 17వ తేదీన వినాయకుడి విగ్రహ నిమజ్జనం జరగనుంది. దాంతో వినాయక నిమజ్జనం ఊరేగింపు కారణంగా.. ఆ రోజు జరగాల్సిన మిలాద్ ఉన్ నబీ ఊరేగింపు ర్యాలీ వాయిదా పడే అవకాశమున్నట్లు సమాచారం. అయితే ఈ నెల 19వ తేదీ మిలాద్ ఉన్ నబీ ఊరేగింపు జరిగే అవకాశముందని ఓ చర్చ సైతం సాగుతుంది.

## సిరిసిల్లలో పవర్ లూం క్లస్టర్ ఏర్పాటు చేయండి

### కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌ను కోరిన బండి

న్యూఢిల్లీ,(ప్రజా మంటలు): సిరిసిల్లలో పవర్ లూం క్లస్టర్ ఏర్పాటు చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కేంద్రాన్ని కోరారు. ఈ మేరకు ఢిల్లీలో కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌ను బుధవారం నాడు బండి సంజయ్ కలిశారు. పవర్ లూం క్లస్టర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. నేషనల్ హ్యాండ్లూం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నేతన్నలు కొనుగోలు చేసేందుకు అవసరమైన ముడిసరుకు డిపో(యార్న్ డిపో)ను ఏర్పాటు చేయాలని రిక్వెస్ట్ చేశారు. ఫ్యాషన్ పెరిగిపోయి, సంప్రదాయ ఉత్పత్తులకు పోటీ పెరిగిపోయిందని, దాంతోపాటు ముడిసరుకు ధరలు పెరగడంతో ఉత్పత్తుల ధర అధికం అవుతుందన్నారు. కనుక ముడిసరుకు ఖర్చులు పెరగడంతో చేనేత కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని.. వారికి సబ్సిడీని 80 శాతం మేరకు పెంచాలని బండి సంజయ్ కోరారు. సిరిసిల్లలో పవర్ లూం క్లస్టర్ ను ఏర్పాటు చేస్తే, స్థానికంగా వేలాది మంది చేనేత కార్మికులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. సంప్రదాయ మెషీన్లు కాకుండా, ఆధునిక యంత్రాలు వారికి అందిస్తే.. ఉత్పాదకత పెరుగుతుందని గిరిరాజ్ సింగ్ కు తెలిపారు. కార్మికులు సాధ్యమైనంత త్వరగా నేత ఉత్పత్తులను అందిస్తూ, అప్పుల బాధ లేకుండా కుటుంబాన్ని పోషించుకుంటారని పేర్కొన్నారు. నాణ్యమైన వస్త్రాలను అందించడంతోపాటు వారి మధ్య ఆరోగ్యకరమైన పోటీతత్వాన్ని పెంచుతాయన్నారు. పావలా వడ్డీకే రుణాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. తన అభ్యర్థనపై గిరిరాజ్ సింగ్ సానుకూలంగా స్పందించారని.. యార్న్ డిపో ఏర్పాటుతోపాటు పవర్ లూం క్లస్టర్ మంజూరుపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామన్నట్లు తెలిపారు. 80 శాతం సబ్సిడీ, పావులా వడ్డీకే రుణాలు వంటి అంశాల అమలు సాధ్యాసాధ్యాలపై ఉన్నతాధికారులతో చర్చించి కేంద్ర మంత్రి నిర్ణయం తీసుకుంటారన్నారు.

## శ్రీశైలం జలవిద్యుత్ కేంద్రంలో భారీ పేలుడు

### భయంతో పరుగులు తీసిన సిబ్బంది

### - మరమ్మతులు చేసిన మళ్లీ విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించిన అధికారులు

నంద్యాల (ప్రజా మంటలు):శ్రీశైలం కుడిగట్టు జలవిద్యుత్ కేంద్రంలో భారీ పేలుడు సంభవించింది. ఏడో నంబర్ యూనిట్‌లో కండెన్సర్ కాలిపోయి భారీ శబ్దాలతో పేలుడు జరిగింది. పవర్ హౌస్‌లో వచ్చిన శబ్దాలకు సిబ్బంది పరుగులు పెట్టారు. కాసేపు ఏం జరిగింతో అర్థంకాక ఉద్యోగులు అయోమయానికి గురయ్యారు. అసలే జలశయానికి వరద ఉధృతి అధికంగా ఉండడంతో ఏం జరిగిందో అని భయాందోళన కు గురయ్యారు. ప్రమాదం జరిగిన వెంటనే అధికారులు ఏడో నంబర్ యూనిట్‌లో విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేశారు. అనంతరం సమస్యను గుర్తించిన అధికారులు సాంకేతిక లోపం తలెత్తి శబ్దాలు వచ్చినట్లు తెలిపారు. కండెన్సర్ కాలిపోయి పేలుడు సంభవించినట్లు గుర్తించి మరమ్మతులు చేపట్టారు. సమస్యను పరిష్కరించిన విద్యుత్ ఉత్పత్రి ప్రారంభించేందుకు చర్యలు చేపట్టారు. మరోవైపు శ్రీశైలం జలాశయానికి వరద ఉధృతి కాస్త తగ్గింది. ప్రాజెక్టు ఇన్ ఫ్లో 99,615క్యూసెక్కులు కాగా.. ఔట్ ఫ్లో 1,81,235 క్యూసెక్కులు గా ఉంది. దీంతో జలాశయం 6గేట్లు 10అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885అడుగులు కాగా.. ప్రస్తుతం 883.50అడుగులకు చేరుకుంది. ఈ క్రమంలో శ్రీశైలం జల విద్యుత్ కేంద్రంలోని పవర్ హౌస్‌లో బుధవారం భారీ పేలుడు శబ్దం వినిపించింది. దీంతో వెంటనే అప్రమత్తమైన అధికారులు విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేశారు. సాంకేతిక లోపం తలెత్తడంతో ఏడో నంబర్ యూనిట్‌లో విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేసినట్లు అధికారులు ప్రకటించారు. శ్రీశైలం విద్యుత్ కేంద్రంలో భారీ పేలుడు శబ్దం వినిపించడంతో విధుల్లో ఉన్న ఉద్యోగులు భయాందోళనకు గురయ్యారు. కాగా, సాంకేతిక లోపంతో నిలిచిపోయిన విద్యుత్ ఉత్పత్తి యూనిట్‌లో అధికారులు మరమ్మతు పనులు చేపట్టారు. ఈ పేలుడుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పొంచివున్న మరో అల్పపీడనం

### - తెలంగాణలో పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశం

హైదరాబాద్, (ప్రజా మంటలు): ప్రస్తుతానికి తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు తెరిపినిచ్చాయి. దీంతో కాస్త ఉపశమనం కలిగినా.. మళ్లీ మరో అల్పపీడన గండం పొంచి ఉందని వాతావరణ శాఖ అప్రమత్తం చేసింది. మరి రెండు తెలుగు రాష్ట్రాల్లో పలు జిల్లాలకు హెచ్చరికలు పంపింది. గురువారం బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావం వల్ల ఏపీలో బుధవారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముంది. మధ్యాహ్నం 3 గంటల తర్వాత కోస్తాంధ్ర, ఉత్తరాంధ్రలో ఓ గంటపాటూ భారీ వర్షాలు కురుస్తాయి. ఆ తర్వాత కూడా మోస్తరుగా కురుస్తాయి. ఇవాళ రాయలసీమలో మాత్రం వర్షాలు లేవు. అరేబియా సముద్రంలో గాలి వేగం గంటకు 30 కిలోమీటర్లుగా ఉంది. అయితే ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం గంటకు 15 నుంచి 25 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయి. భారీ వర్షాలతో అల్లాడుతున్న రాష్ట్ర ప్రజలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం మరో హెచ్చరిక జారీ చేసింది. రాష్ట్రంలో బుధవారం పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. గురు, శుక్రవారాల్లో రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కొన్నిచోట్ల కురుస్తాయని తెలిపింది. మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా పది మండలాల్లో 6-10 సెంటీమీటర్ల మధ్య, 103 మండలాల్లో 1.5?6 సెంటీమీటర్ల మధ్య వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ పేర్కొంది. సెప్టెంబరు 3 నాటికి 148 మండలాల్లో అత్యధిక వర్షపాతం, 293 మండలాల్లో అధిక వర్షపాతం రికార్డు అయినట్లు వెల్లడించింది. 170 మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదు కాగా, ఒక్క మండలంలో ఇప్పటికి లోటు వర్షపాతం నమోదైనట్లు తెలిపింది. మెదక్ జిల్లా శంకరంపేటలో అత్యధికంగా 8.8 సెంటీమీటర్ల వర్షపాతం, అదే జిల్లా కుల్చారంలో 8.7, సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్‌లో 8.6, మెదక్ జిల్లా టేక్మల్‌లో 8.1, పాపన్నపేటలో 8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయినట్లు పేర్కొంది. మరోవైపు సెప్టెంబరు నెలవారీ వర్షపాత అంచనాను భారత వాతావరణ శాఖ విడుదల చేసింది. నెలలో రాష్ట్రంలోని పశ్చిమ, తూర్పు తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో సాధారణం కంటే తక్కువగా, మిగతా జిల్లాల్లో సాధారణం, అంతకంటే ఎక్కువగా వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. ఇవాళ ఉదయం నుంచే హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. పలు చోట్ల తేలికపాటి జల్లులు కురుస్తుండగా.. మరికొన్ని చోట్ల ఓ మోస్తరు వర్షం పడుతోంది. ఆఫీసు వేళలు కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. తెలంగాణ అంతటా వర్షాలు తేలికపాటి నుంచి మోస్తరుగా కురుస్తాయి. ఉత్తర తెలంగాణలో కొన్ని చోట్ల మాత్రం భారీగా వర్షాలు కురిసే అవకాశముంది. ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, నల్గొండ, సిద్దిపేట, హనుమకొండ, యాదాద్రి జిల్లాలకు భారీ వర్ష సూచన చేసిన అధికారులు.. పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఆశ్రెడీ మంగళవారం రాత్రి నుంచి తెలంగాణలో వాన పడుతోంది. ఇక హైదరాబాద్‌లోనూ ఇవాళ మోస్తరు వర్షాలు పడతాయని వాతావరణ కేంద్రం చెప్పింది.

## సోషల్ వెల్ఫేర్‌లో పనిచేస్తున్న 6200 మంది తొలగింపు దుర్మార్గపు చర్య

### - మండిపడ్డ హరీశ్ - వరద బాధితులకు బీఆర్ఎస్ సాయం

### - పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాలతో నిర్ణయం

### - ఎమ్మెల్సీలు,ఎమ్మెల్యే ఒక నెల వేతనం విరాళం అందిస్తామని వెల్లడి

హైదరాబాద్, (ప్రజా మంటలు):

సోషల్ వెల్ఫేర్ విద్యాలయాల్లో పనిచేస్తున్న 6,200 మంది పార్ట్‌టైం టీచర్లు, లెక్చరర్లు, డీఈవోలను ఏకకాలంలో విధుల నుంచి తొలగించడం దుర్మార్గమైన చర్య అని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. దీన్ని బీఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.మూడు నెలలుగా జీతాలు చెల్లించరు. ఇదేంటని అడిగినందుకు ఉద్యోగాల నుండి తొలగిస్తారు.. ఇదేనా మీ ప్రజా పాలన? అని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఇదేనా మీరు చెప్పిన ఇందిరమ్మ రాజ్యం? అని నిలదీశారు. విద్యా సంవత్సరం మధ్యలో టీచర్లను తొలగించి వారి కుటుంబాల్లో తీరని శోకాన్ని మిగిల్చారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయుల బతుకులను ఆగం చేశారని మండిపడ్డారు. మరోవైపు మీ నిర్లక్ష్య, అర్థం లేని నిర్ణయం వల్ల వేలాదిమంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తొలగించిన పార్ట్‌టైం లెక్చరర్లు, టీచర్లు, డీఈవోలను వెంటనే తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మూడు నెలల పెండింగ్ జీతాలను తక్షణమే చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

**వరద బాధితులకు బిఆర్ఎస్ సాయం**

రాష్ట్రంలోని ఖమ్మం జిల్లాలో వరద బీభత్సం అంతాఇంతా కాదు. భారీ వరదలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నిత్యవసర వస్తువుల కోసం అల్లాడిపోతున్న పరిస్థితి. ఈ క్రమంలో వరద బాధితులకు విరాళాలు ఇచ్చేందుకు అనేక మంది ముందుకు వస్తున్నారు. తాజాగా బీఆర్ఎస్ నేతలు కూడా వరద బాధితుల కోసం భారీ విరాళాన్ని అందజేయనున్నట్లు మాజీ మంత్రి హరీష్‌రావు ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఒక నెల జీతం విరాళంగా ఇవ్వాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించారని తెలిపారు. ఖమ్మం వరదల కారణంగా చాలా నష్టపోయారన్నారు. సిద్దిపేట కౌన్సిలర్‌లు కూడా ఒక నెల జీతం ఇవ్వాలని నిర్ణయించారని మాజీ మంత్రి ప్రకటించారు. మానవ సేవయే మాధవ సేవ.. ఆపదలో ఉన్న వారికి సేవ చేస్తే భగవంతుడికి సేవ చేసినట్టే అని చెప్పుకొచ్చారు. ఖమ్మంలో వరదలు వస్తే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కున్నారన్నారు. అన్ని రకాల వస్తువులు పూర్తిగా ధ్వంసం అయ్యాయన్నారు. సిద్దిపేట నుంచి సేవలు అందించేందుకు చాలా మంది ముందుకు వచ్చారని తెలిపారు. సిద్దిపేట నుంచి రేపు 6 లారీల్లో సామాన్లు పంపిస్తున్నామని తెలిపారు. సహాయం చేయడంలో ఇంకా ముందుకు రావాలని హరీష్ రావు పిలుపునిచ్చారు. బుధవారం సిద్దిపేట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో అమర్ నాథ్ అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన మట్టి వినాయకుల పంపిణి కార్యక్రమంలో హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అమర్ నాథ్ సేవా సమితి సేవలు దేశ వ్యాప్తంగా వెళ్లాయని... వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు తెలిపారు. 13 సంవత్సరాలుగా మంచు కొండల్లో సేవలు అందిస్తున్నారన్నారు. ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలకు నిలయం సిద్దిపేట అని అన్నారు. ఇప్పుడు ప్రకృతి కోసం మట్టి వినాయకులు పంచుతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ ప్రకృతిని కాపాడాలని అన్నారు. సకల కార్యాలకు విఘ్నేశ్వరున్ని మొదటగా పూజిస్తామని.. ఆకర్షణ కన్నా ఆధ్యాత్మిక ముఖ్యమన్నారు. మట్టి గణపతే మహా గణపతి అని తెలిపారు. ప్రకృతి ప్రేమిద్దాం.. మట్టి వినాయకులను పూజిద్దాం అని హరీష్ రావు వెల్లడించారు.

## బస్తర్ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీకి భారీ నష్టం

### కేంద్ర కమిటీ సభ్యుడు జగన్ దాదా అలియాస్ ఏసోబు మృతి



హైదరాబాద్, (ప్రజా మంటలు):



ఛత్తీస్‌గఢ్ అడవుల్లో పోలీసులకు మావోయిస్టులకు జరిగిన ఎన్ కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత, తొలితరం నాయకుడు మృతి చెందినట్టు పోలీసులు తెలిపారు. మావోయిస్టు పార్టీ తొలితరం నాయకుడు.. కేంద్ర కమిటీ సభ్యుడు మాచర్ల ఏసోబు అలియాన్ జగన్ ఊరఫ్ రణదేవ్ దాదా ఛత్తీస్‌గఢ్ అడవుల్లో జరిగిన ఎదురు కాల్పుల్లో మృతిచెందారు. రణ్‌దేవ్ దాదా కేంద్ర మిలటరీ ఫోర్స్ ఇంఛార్జీగా పార్టీ కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. మహారాష్ట్ర - చత్తీస్‌గఢ్ బార్డర్ ఇంఛార్జి అయిన రణదేవ్ బాబాను ఎదురు కాల్పుల్లో హతమార్చినట్టు దంతెవాడ పోలీసులు ధృవీకరించారు. రణదేవ్ బాబా స్వస్థలం హన్మకొండ జిల్లా కాజీపేట మండలం టేకులగూడ గ్రామం అని పోలీసులు తెలిపారు. జగన్‌పై ఇప్పటికే రూ. 25 లక్షల రూపాయల రివార్డు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. జగన్‌తో పాటు మరో ఎనిమిది మంది చనిపోయినట్లు పోలీసులు వెల్లడించారు.

**చనిపోయిన మావోయిస్టుల వివరాలు..**

రణధీర్.. డికెఎస్ జెడ్ సిఎం, వరంగల్ నివాసి (రివార్డు 25 లక్షలు), కుమారి శాంతి.. 31 పిఎల్ సభ్యులు (రివార్డు 05 లక్షలు), సుశీల మడకం.. ఎసిఎం (రివార్డు- 05 లక్షలు), గంగి ముచకి, హెూదా- కాటేకల్యాణ్. ఏరియా కమిటీ సభ్యుడు (రివార్డు-05 లక్షలు), కోసా మాద్వి, హెూదా- మలంగిర్, ఏరియా కమిటీ పార్టీ సభ్యుడు (రివార్డు- 05 లక్షలు), లలిత.. డివిసిఎం సురక్షా దళ్ సభ్యుడు (రివార్డు 05 లక్షలు), కవిత.. గార్డ్ ఆఫ్ ఏఓబిఎస్ జెడ్ సి (రివార్డు- 05 లక్షలు), 8. హిడ్మే మంకం.. డివిసిఎం సురక్షా దళ్ సభ్యుడు (రివార్డు 02 లక్షలు), కమలేష్.. ప్లాటూన్ సభ్యుడు, బీజాపూర్ నివాసి (రివార్డ్ 2 లక్షలు)

# వరదప్రాంతాల్లో అంబులెన్సులు

- ప్రతి గ్రామ సచివాలయంలో ఒక మెడికల్ క్యాంప్
- ప్రతి కుటుంబానికి 25 కిలోల బియ్యంతో పాటు నిత్యావసరాలు
- చనిపోయిన వారిని గుర్తించి కుటుంబాలకు అప్పగింత
- లోకేశ్‌కు బుడమేరు రక్షణ బాధ్యతల పర్యవేక్షణ
- మంత్రులు,అధికారులు, కలెక్టర్లతో సిఎం చంద్రబాబు టెలి కాన్ఫరెన్స్



అమరావతి,(ప్రజా మంటలు): వరద ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యల్లో భాగంగా అంబులెన్స్‌లను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయకచర్యలపై మంత్రులు, జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఆయన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి కుటుంబానికి సాయం అందించాలన్నారు. వరదల్లో చనిపోయిన వారిని గుర్తించి వారి కుటుంబాలకు అప్పగించాలని చెప్పారు. ఎవరూ రాకపోతే ప్రభుత్వం తరఫునే గౌరవంగా అంత్యక్రియలు నిర్వహించాలని చెప్పారు. ప్రతి సచివాలయంలో ఒక మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రతి కుటుంబానికి నిత్యావసరాలు అందజేయాలి. 25 కిలోల బియ్యం, లీటర్ పామాయిల్, 2 కిలోల ఉల్లిపాయలు, 2 కిలోల బంగాళదుంపలు, కిలో చక్కెర ఇవ్వాలి. మొబైల్ రైతుబజార్లు ఏర్పాటు చేసి తక్కువ ధరకు కూరగాయలు అందజేయాలి. ముంపు ప్రాంతాల్లో విస్తృతంగా చర్యలు చేపట్టి సాధారణ స్థితికి తీసుకొస్తున్నాం. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు పరిహారాన్ని ప్రభుత్వం తరఫున అందించాలి. జ్వరాల నుంచి జాగ్రత్తలపై కరపత్రాల ద్వారా ప్రజలను చైతన్యపరచాలి. ఎవరికి ఏ మెడిసిన్ కావాలన్నా అందుబాటులో ఉంచాలి. పంటనష్టంపై అంచనాలు నమోదు చేయాలని చంద్రబాబు తెలిపారు. మరోవైపు

అకాల వర్షాలు వల్ల మళ్ళీ బుడమేరుకు వరద ప్రవాహం పెరిగింది. దీంతో బుడమేరుకు గండ్లు పడిన ప్రదేశంలో యుద్ధ ప్రాతిపదికన చర్యలకు అధికారులు ఉపక్రమించారు.

కొండపల్లి శాంతినగర్ వద్ద బుడమేరుకి మూడు చోట్ల గండ్లు పడ్డాయి. 200 మీటర్ల మేర గండ్లు పడడంతో కవులూరు, ఈలప్రోలు రాయనపాడు, సింగినగర్ మీద బుడమేరు విరుచుకుపడింది. వరద ఉధృతి తగ్గడంతోఇరిగేషన్ అధికారులు గండ్లను పూడుస్తున్నారు. గండ్లు పడడానికి ప్రధాన కారణం గత వైసీపీ ప్రభుత్వంలో అక్రమ మట్టి తవ్వకాలేనని రైతులు అంటున్నారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.మరోవైపు బుడమేరుకు పడిన గండ్లు పూడ్చివేత కార్యక్రమాలను పర్యవేక్షించాల్సిందిగా మంత్రి లోకేష్‌ను సీఎం చంద్రబాబు ఆదేశించారు. బుడమేరు కుడి, ఎడమ ప్రాంతాల్లో పడిన గండ్లు గురించి నారా లోకేష్.. అధికారులను అడిగి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా గండ్లు పూడ్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. గండ్లు పూడ్చివేత పనులను పర్యవేక్షించడానికి బుడమేరు వద్దకు లోకేష్ బయలుదేరి వెళ్లారు. మంత్రి లోకేష్ పర్యవేక్షణలో విజయవాడలో సహాయ చర్యలు యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయి. వరద బాధితులకు ఉదయమే ఇళ్లకు వెళ్లి 1200 మంది టీడీపీ కార్యకర్తలు టిఫిన్, పాలు అందజేశారు. వరద ప్రభావానికి గురైన 36 వార్డుల్లో మంత్రులు, ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో ముమ్మరంగా సహాయ కార్యక్రమాలు జరుగుతున్నాయి.

అకాల వర్షాల వల్ల మళ్ళీ బుడమేరుకు వరద ప్రవాహం పెరిగిందని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం రాత్రి, బుధవారం తెల్లవారుజామున మైలవరం, ఎగువ ప్రాంతమైన ఖమ్మం ఏరియాలో వర్షాలు పడటం వల్ల బుడమేరుకు 10 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం వస్తోంది. కొండపల్లి శాంతినగర్ ఎర్రబడ్జి వద్ద ఉన్న చెరువు కట్ట కూడా తెగిందన్నారు. దయచేసి చెరువుల గండ్లను తక్షణమే పూడ్చాలని విజ్ఞప్తి చేశారు. అలానే బుడమేరు పరివాహక ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తను గొల్లపూడి మార్కెట్ యార్డులో ఉన్నానని, జక్కంపూడి కాలనీలోని వరద బాధితులకు ఆహారాన్ని పంపించే పనిలో నిమగ్నమై ఉన్నానన్నారు. అత్యవసరమైతే తనకు ఫోన్ చేయాలని వసంత కృష్ణ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

## భీమిలి తీరంలో విజయసాయి కుమార్తె అక్రమ నిర్మాణాలు

### కూల్చివేతలు చేపట్టిన జివిఎంసి అధికారులు



విశాఖపట్టణం, సెప్టెంబర్4 (ప్రజా మంటలు): విశాఖ జిల్లా భీమిలి తీరంలో వైకాపా ఎంపీ విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డి సీఆర్‌జెడ్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన అక్రమ కట్టడాలను జీవీఎంసీ అధికారులు కూల్చివేసారు. భీమిలి జోన్ పట్టణ సహాయ ప్రణాళికాధికారి బి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సిబ్బంది ఉదయం 7 గంటల నుంచి బీచ్ ఒడ్డున హోటల్ కోసం వేసిన కాంక్రీట్ పిల్లర్స్, గోడలు, ఇతర నిర్మాణాలను తొలగిస్తున్నారు. కూల్చివేతల సందర్భంగా భీమిలి పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ తొలగింపు పక్రియను ఎవరూ అడ్డుకోకపోవడంతో సజావుగా జరుగుతున్నట్లు అధికారులు తెలిపారు. తొలగింపు పూర్తయ్యే సరికి సాయంత్రం అవుతుందని అంచనా వేస్తున్నారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీ ముఖ్య నాయకులు ఇక్కడి భూములను దౌర్జన్యంగా పెద్ద స్థాయిలో ఆక్రమించారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో విజయ సాయిరెడ్డి కుమార్తె అక్రమాలపై జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్, మరికొందరు కూటమి నేతలు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం భీమిలి తీరంలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నట్లు నిర్ధరించింది. వీటిని వెంటనే తొలగించాలని ఉత్తర్వులు జారీ చేయడంతో ఆ మేరకు అధికారులు తొలగింపు పక్రియ చేపట్టారు. కూల్చివేతల పట్ల విశాఖ నగరవాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వైకాపా నాయకులు పాల్పడిన మరిన్ని భూఅక్రమాలపై చర్యలు తీసుకోవాలని వారంతా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## ధ్వంసమైన రైల్వే ట్రాక్‌ల పునరుద్ధరణ

### విజయవాడ-సికింద్రాబాద్ మధ్య రైళ్ల రాకపోకలు



హైదరాబాద్,సెప్టెంబర్4 (ప్రజా మంటలు): మహబూబాబాద్ జిల్లాలో ఆరు చోట్ల ధ్వంసమైన రైల్వే ట్రాక్‌ల పునరుద్ధరణ పనులు పూర్తయ్యాయి. దీంతో విజయవాడ -హైదరాబాద్ మధ్య రైలు సర్వీసులు తిరిగి ప్రారంభమయ్యాయి. వరంగల్ మీదుగా హైదరాబాద్ వెళ్లే రైళ్లను అధికారులు పంపిస్తున్నారు. ట్రయల్ రన్‌లో భాగంగా విజయవాడ నుంచి గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌ను హైదరాబాద్‌కు పంపించారు. గుంటూరు, విజయవాడ,వరంగల్ మీదుగా గోల్కొండ ఎక్స్‌ప్రెస్ హైదరాబాద్‌కు చేరనుంది. ఇదిలావుంటే తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు, ట్రాక్‌ల కింద మట్టి కొట్టుకుపోవడంతో దక్షిణ మధ్య రైల్వే చాలా రైళ్లను రద్దు చేసింది. దీంతో ఆయా ప్రాంతాలకెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వందలాది రైళ్లు రద్దు కావడంతో మూడురోజులుగా సికింద్రాబాద్ స్టేషన్‌లో జనం రద్దీ తగ్గిపోయింది. సికింద్రాబాద్ నుంచి వెళ్లే సింహపురి, మణుగూరు, శాతవాహన, చార్మినార్, విశాఖ, భాగ్యనగర్, కాకతీయ, బీదర్ వంటి రైళ్లు రద్దు కావడంతో ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకుంటున్నారు. సికింద్రాబాద్ నుంచి వెళ్లే సంత్రగచ్ ఎక్స్‌ప్రెస్ రైలు మంగళవారం 6 గంటలు ఆలస్యంగా వెళ్లింది. రిజర్వేషన్ కోసం పడిగాపులు: సికింద్రాబాద్ నుంచి వివిధ రాష్ట్రాలకు వెళ్లేందుకు ప్రయాణికులు రిజర్వేషన్ టికెట్ల కోసం పడిగాపులు పడుతున్నారు. రేత్తి÷ల్ బస్టాండ్ సమీపంలోని రిజర్వేషన్ కార్యాలయం వద్ద తెల్లవారుజాము నుంచే క్యూ కడుతున్నారు. అయితే కొన్ని రైళ్లలో రిజర్వేషన్ మినహా జనరల్ టికెట్లు మాత్రమే జారీ చేస్తున్నారు.

## శ్రీశైలం జలవిద్యుత్ కేంద్రంలో భారీ పేలుడు

### పేలు శబ్దాలతో పరుగులు తీసిన సిబ్బంది

### తరవాత సరిచేసి..విద్యుత్ ఉత్పత్తి ప్రారంభం

నంద్యాల,సెప్టెంబర్4 (ప్రజా మంటలు): శ్రీశైలం కుడిగట్టు జలవిద్యుత్ కేంద్రంలో భారీ పేలుడు సంభవించింది. ఏడో నంబర్ యూనిట్‌లో కండెన్సర్ కాలిపోయి భారీ శబ్దాలతో పేలుడు జరిగింది. పవర్ హౌస్‌లో వచ్చిన శబ్దాలకు సిబ్బంది పరుగులు పెట్టారు. కాసేపు ఏం జరిగింతో అర్థంకాక ఉద్యోగులు అయోమయానికి గురయ్యారు. అసలే జలశయానికి వరద ఉధృతి అధికంగా ఉండడంతో ఏం జరిగిందో అని భయాందోళన కు గురయ్యారు. ప్రమాదం జరిగిన వెంటనే అధికారులు ఏడో నంబర్ యూనిట్‌లో విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేశారు. అనంతరం సమస్యను గుర్తించిన అధికారులు సాంకేతిక లోపం తలెత్తి శబ్దాలు వచ్చినట్లు తెలిపారు. కండెన్సర్ కాలిపోయి పేలుడు సంభవించినట్లు గుర్తించి మరమ్మతులు చేపట్టారు. సమస్యను పరిష్కరించిన విద్యుత్ ఉత్పత్రి ప్రారంభించేందుకు చర్యలు చేపట్టారు. మరోవైపు శ్రీశైలం జలాశయానికి వరద ఉధృతి కాస్త తగ్గింది. ప్రాజెక్టు ఇన్ ఫ్లో 99,615క్యూసెక్కులు కాగా.. ఔట్ ఫ్లో 1,81,235 క్యూసెక్కులు గా ఉంది. దీంతో జలాశయం 6గేట్లు 10అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885అడుగులు కాగా.. ప్రస్తుతం 883.50అడుగులకు చేరుకుంది. ఈ క్రమంలో శ్రీశైలం జల విద్యుత్ కేంద్రంలోని పవర్ హౌస్‌లో బుధవారం భారీ పేలుడు శబ్దం వినిపించింది. దీంతో వెంటనే అప్రమత్తమైన అధికారులు విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేశారు. సాంకేతిక లోపం తలెత్తడంతో ఏడో నంబర్ యూనిట్‌లో విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేసినట్లు అధికారులు ప్రకటించారు. శ్రీశైలం విద్యుత్ కేంద్రంలో భారీ పేలుడు శబ్దం వినిపించడంతో విధుల్లో ఉన్న ఉద్యోగులు భయాందోళనకు గురయ్యారు. కాగా, సాంకేతిక లోపంతో నిలిచిపోయిన విద్యుత్ ఉత్పత్తి యూనిట్‌లో అధికారులు మరమ్మతు పనులు చేపట్టారు. ఈ పేలుడుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కొట్టుకు పోయిన వాహనాల కోసం వెతుకులాట

విజయవాడ,సెప్టెంబర్4 (ప్రజా మంటలు): విజయవాడలో కురిసిన భారీ వర్షాలు, ముంచెత్తిన వరదలకు కొట్టుకు పోయిన వాహనాల కోసం వెతుకులాట మొదలు పెట్టారు. కొట్టుకుపోయిన తమ వాహనాలు సితార, చిట్టినగర్ ప్రాంతాల్లో తేలుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వాహనాలు కాలువల్లో తేలుతూ ఉండటం చూసి బాధపడ్డారు. మరికొందరు వారి వాహనాలకు కోసం పలు ప్రాంతాల్లో ఇంకా గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. వరద నీటిలో చిక్కుకున్న వేలాది వాహనాలకు ప్రకృతి వైపరిర్యాల దృష్ట్యా ఇన్సూరెన్స్ వర్తించదు. అయితే ఆయా ఇన్సూరెన్స్ కంపెనీలతో మాట్లాడి బాధితులకు పరిహారాన్ని ఇప్పించే లాగా కూడా చర్యలు తీసుకోవడానికి ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వరదబాధితుల కోసం విరాళాల సేకరణ

## ప్రజలను ఆదుకోవాలన్న సిటియూ నేతలు

తిరుపతి,సెప్టెంబర్4 (ప్రజా మంటలు): వరద ముప్పులో సర్వం కోల్పోయిన బాధితులను విరివిరిగా విరాళాలు ఇచ్చి ఆదుకోవాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు విజ్ఞప్తి చేశారు. తిరుపతిలో బుధవారం భవాని నగర్ సర్కిల్లో సిఐటియు ఆధ్వర్యంలో విరాళాలను సేకరించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగారావ్ మాట్లాడుతూ రాష్ట్రంలో భారీ వర్షాల వల్ల 17 మంది చనిపోయారని అన్నారు. కృష్ణానది బుడంమేరకు గత రెండు దశాబ్దాలలో ఎన్నడూ లేనంత వరదరావడం వల్ల లక్షలాదిమంది నిరాశ్రయులు అయ్యారని చెప్పారు. వందలాది ఇల్లు కూలిపోవడం కాకుండా వారి ఇంట్లో ఉన్న సామాన్లు నిత్యవసర సరుకులు పనికి రాకుండా పోయాయని తెలిపారు. వరద సహాయ కార్యక్రమంలో సిఐటియు భాగస్వామిగా ఉందని బాధితులకు వసతి ఆహారము నీరు అందించడానికి సిఐటియు కార్యకర్తలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సహాయం సరిపోదని మరింత కావాలంటే రాష్ట్ర ప్రజానీకం అంత తోడ్పాటు అందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి రూపొంది మాట్లాడుతూ విజయవాడలో ఇంకా చాలా దిగ్బంధంలోనే ఉందని ఆహారము మంచినీరు కోసం ప్రజలు పాట్లు పడుతున్నారని, ప్రతి ఒక్కరు వరద బాధితులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ విరాళాల సేకరణ కార్యక్రమం తిరుపతి భవాని నగర్ లోని అన్ని ప్రాంతాల్లో విరాళాలు సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వి నాగరాజు, సిఐటియు జిల్లా నాయకులు జి బాలసుబ్రహ్మణ్యం, ఎస్ జై చంద్ర, టి సుబ్రహ్మణ్యం, వేణు 5వ జిల్లా కార్యదర్శి పి సాయిలక్ష్మి, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి హేమలత, హకర్స్ యూనియన్ నాయకురాలు బుజ్జమ్మ పాల్గొన్నారు.



## టిడిపి కార్యాలయంపై దాడి కేసు

### వైసిపి నేతల ముందస్తు బెయిల్ తిరస్కరణ

అమరావతి,(ప్రజా మంటలు): టీడీపీ కేంద్ర కార్యాలయం, చంద్రబాబు నివాసంపై జరిగిన దాడి కేసుల్లో వైసీపీ నేతలకు బిగ్ షాక్ తగిలింది. ఈ కేసుల్లో ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించిన వైసీపీ నేతలకు నిరాశే ఎదురైంది. వైసీపీ నేతలకు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై బుధవారం హైకోర్టులో విచారణకు రాగా.. బెయిల్ ఇచ్చేందుకు ధర్మాసనం తిరస్కరించింది. హైకోర్ట్ ఉత్తర్వులను రెండు వారాల పాటు సస్పెండ్ చేసి తమకు సుప్రీంకోర్టుకు వెళ్లేందుకు అవకాశం ఇవ్వాలని వైసీపీ నేతల తరపు న్యాయవాదులు కోరారు. ఇందుకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పు ఉందని వైసీపీ నేతల తరపు న్యాయవాదులు చెప్పారు. అయితే సుప్రీంకోర్టు తీర్పు అలా లేదని కోర్టుకు టీడీపీ న్యాయవాదులు తీర్పు కాపీ ఇచ్చారు. అన్నింటినీ పరిశీలించిన హైకోర్టు తుది ఉత్తర్వులు మధ్యాహ్నం ఇస్తామని పేర్కొంది. ÷ూగా.. 2021 అక్టోబరు 19న జరిగిన మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంపై వైసీపీ మూకలు దాడికి తెగబడ్డ విషయం తెలిసిందే. అప్పట్లో వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండటంతో పోలీసులు తూతూమంత్రంగా కేసు నమోదు చేసి చేతులు దులుపుకున్నారు. అయితే రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి రావడంతో ఈ కేసుపై దృష్టి సారించారు. ఈ ఘటనపై మంగళగిరి రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో ఇప్పటివరకు మొత్తం 106 మందికి టీడీపీ కార్యాలయంపై దాడిలో ప్రమేయం ఉన్నట్లు పోలీసుల విచారణలో గుర్తించారు. 21 మందిని అరెస్టు చేసి రిమాండుకు పంపించారు. మిగతా 85 మందికి మంగళగిరి రూరల్ పోలీసులు ఈ నెల 19 నుంచి నోటీసులు జారీ చేశారు. వీరిలో ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డితోపాటు, విజయవాడకు చెందిన వైసీపీ నేత దేవినేని అవినాష్, అరవ సత్యం వంటి ముఖ్య నేతలతోపాటు ఓ న్యూస్ చానల్ రిపోర్టర్ కూడా ఉన్నాడు. అందుబాటులో లేని వారి ఇళ్లకు నోటీసులు అతికిస్తున్నారు.

## వరదల నుంచి కొంత ఉపశమనం

### పొంచివున్న మరో అల్పపీడనం

### తెలంగాణలో పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశం

హైదరాబాద్,సెప్టెంబర్4(ప్రజా మంటలు): ప్రస్తుతానికి తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు తెరిపినిచ్చాయి. దీంతో కాస్త ఉపశమనం కలిగినా.. మళ్లీ మరో అల్పపీడన గండం పొంచి ఉందని వాతావరణ శాఖ అప్రమత్తం చేసింది. మరి రెండు తెలుగు రాష్ట్రాల్లో పలు జిల్లాలకు హెచ్చరికలు పంపింది. గురువారం బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావం వల్ల ఏపీలో బుధవారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముంది. మధ్యాహ్నం 3 గంటల తర్వాత కోస్తాంధ్ర, ఉత్తరాంధ్రలో ఓ గంటపాటూ భారీ వర్షాలు కురుస్తాయి. ఆ తర్వాత కూడా మోస్తరుగా కురుస్తాయి. ఇవాళ రాయలసీమలో మాత్రం వర్షాలు లేవు. అరేబియా సముద్రంలో గాలి వేగం గంటకు 30 కిలోమీటర్లుగా ఉంది. అయితే ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం గంటకు 15 నుంచి 25 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయి. భారీ వర్షాలతో అల్లాడుతున్న రాష్ట్ర ప్రజలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం మరో హెచ్చరిక జారీ చేసింది. రాష్ట్రంలో బుధవారం పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. గురు, శుక్రవారాల్లో రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కొన్నిచోట్ల కురుస్తాయని తెలిపింది. మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా పది మండలాల్లో 6-10 సెంటీమీటర్ల మధ్య, 103 మండలాల్లో 1.5?6 సెంటీమీటర్ల మధ్య వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ పేర్కొంది. సెప్టెంబరు 3 నాటికి 148 మండలాల్లో అత్యధిక వర్షపాతం, 293 మండలాల్లో అధిక వర్షపాతం రికార్డు అయినట్లు వెల్లడించింది. 170 మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదు కాగా, ఒక్క మండలంలో ఇప్పటికి లోటు వర్షపాతం నమోదైనట్లు తెలిపింది. మెదక్ జిల్లా శంకరంపేటలో అత్యధికంగా 8.8 సెంటీమీటర్ల వర్షపాతం, అదే జిల్లా కుల్చారంలో 8.7, సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్‌లో 8.6, మెదక్ జిల్లా టేక్మల్‌లో 8.1, పాపన్నపేటలో 8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయినట్లు పేర్కొంది. మరోవైపు సెప్టెంబరు నెలవారీ వర్షపాత అంచనాను భారత వాతావరణ శాఖ విడుదల చేసింది. నెలలో రాష్ట్రంలోని పశ్చిమ, తూర్పు తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో సాధారణం కంటే తక్కువగా, మిగతా జిల్లాల్లో సాధారణం, అంతకంటే ఎక్కువగా వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. ఇవాళ ఉదయం నుంచే హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. పలు చోట్ల తేలికపాటి జల్లులు కురుస్తుండగా.. మరికొన్ని చోట్ల ఓ మోస్తరు వర్షం పడుతోంది. ఆఫీసు వేళలు కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. తెలంగాణ అంతటా వర్షాలు తేలికపాటి నుంచి మోస్తరుగా కురుస్తాయి. ఉత్తర తెలంగాణలో కొన్ని చోట్ల మాత్రం భారీగా వర్షాలు కురిసే అవకాశముంది. ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, నల్గొండ, సిద్దిపేట, హనుమకొండ, యాదాద్రి జిల్లాలకు భారీ వర్ష సూచన చేసిన అధికారులు.. పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఆల్రెడీ మంగళవారం రాత్రి నుంచి తెలంగాణలో వాన పడుతోంది. ఇక హైదరాబాద్‌లోనూ ఇవాళ మోస్తరు వర్షాలు పడతాయని వాతావరణ కేంద్రం చెప్పింది.



# మళ్లీ గోదావరికి వరదపోటు

**- మొదటి ప్రమాద హెచ్చరిక జారీ**

భద్రాచలం (ప్రజామంటలు): ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో' భద్రాచలంలో గోదావరికి వరద పోటెత్తుతున్నది. గంట గంటకు వరధ ఉధృతి పెరుగుతున్నది. నీటి మట్టం 43.1 అడుగులు చేరడంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఈ క్రమలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. వాగులు, చెరువులు వద్దకు ఎవరు సందర్శకులు వెళ్ల కూడదని, మత్స్యకారులు గోదావరి వద్దకు వెళ్లవద్దని అధికారులు హెచ్చరించారు. భారీ వర్షాలు కురుస్తున్నందున గోదావరి నీటిమట్టం పెరిగే అవకాశం ఉన్నది. కాగా, 48 అడుగులకు చేరితే రెండో ప్రమాద హెచ్చరిక, 53 అడుగులకు నీటి మట్టం చేరితే మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు. ప్రస్తు తం వర్షాలు మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌తో పాటు గోదావరి పరీవాహక ప్రాంతంలో వర్షాలు దంచికొడుతున్నాయి. దాంతో వరద పెరిగే అవకాశం కనిపిస్తున్నది.



# రాజ్యాంగాన్ని పాఠ్యాంశంగా ప్రవేశ పెట్టాలి..



కేంద్రప్రభుత్వం నూతన విద్యావిధానంలో భాగంగాప్రభుత్వ 'ప్రైవేట్ విద్యా' సంస్థల్లో ప్రాథమిక స్థాయి నుండిపీజీస్థాయి వరకురాజ్యాంగాన్ని" కంపల్సరీ పాఠ్యాంశంగా" ప్రవేశ పెట్టి పౌరులకు రాజ్యాంగంపై అవగాహన కలిగించాలి.భారత రాజ్యాంగం ఉనికిలోకి వచ్చి75సంవత్సరాలై ఆజాద్కాఅమృతోశ్చవాలు జరుపుకుంటున్నప్పటికి జనబ ాహుళ్యంలో ఆశించినమేరకురాజ్యాంగం గురించిన అవగాహన పరిజ్ఞానం ప్రచారం చేయడములో కేంద్ర' రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనాయి.

రాజ్యాంగంలోని అంశాలు స్థానిక రాష్ట్ర ' కేంద్ర ప్రభుత్వాల ఏరుపాటు చట్టసభలు 'అభ్యర్థుల ఎన్నిక విధానం 'రాష్ట్రపతి 'ఉపరాష్ట్రతి ఎన్నిక గవర్నర్ల నియామకం కేంద్ర జాబితా రాష్ట్ర జాబితా ఉమ్మడి జాబితా అంశాల పట్ల అవగాహన ఎన్నికల సంఘం సుప్రీమ్ కోర్ట్ హై కోర్టు లకు జడ్జీల నియామకం ప్రభుత్వాల ఏర్పాటు. చట్టాలు ప్రాథమికహక్కులు ' పౌరహక్కుల రాజకీయ " సామాజిక భద్రత చట్టాల పట్ల ప్రజలకు అవగాహన కలిగించే ప్రయత్నం జరుగలేదు.లిరాజ్యాంగం బ్రహ్మ పదార్థంలి రాజ్యాంగం అంటేఎవ్వరికీ అర్థం కానీబ్రహ్మపదార్థం" ఐయ్యింది. రాజ్యాంగ మంటే "ఆంభేడ్కర్" రచించాడు అని మాత్రమే చాలా మందికి తెలుసు.

**రాజ్యాంగం ప్రజలకు అవగాహన**

కేంద్ర ప్రభుత్వం ప్రతి పౌరునికి ఆధార్ కార్డు ఇచ్చి పౌరసత్వ గుర్తింపు ఇచ్చినట్లే ప్రతి పౌరునికి రాజ్యాంగాన్ని ఉచితంగా అందించాలి.రోడు మీద 'భగవత్గీత ' బైబిల్ కురాన్మత గ్రంథాలను ఉచితంగా లేదాతక్కువ ధరలకు అమ్మి నట్లురాజ్యాంగాన్ని వాడుకబాషలో ప్రింట్ చేసి ప్రజలకు పంచిపెట్టాలి. రాజ్యాంగ పట్ల అవగాహన 'చైతన్య సదస్సులు' చర్చాఘోష్టులునిర్వహించాలి .వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా కళారూపాల ద్వారా వాడుక బాషలో నాటక ప్రదర్శన ద్వారా గ్రామీణులకు రాజ్యాంగం పట్ల అవగాహన కలిగించాలి.

**రాజ్యాంగం విశ్వసనీయత**

ఇటీవల రాజ్యాంగాన్ని మార్చాలని, రద్దుచేయాలని అడ్డదారిలో రాజ్యాంగాన్ని నిట్టనిలువునా చీల్చే వ్యూహాలను నిలువరించాలి . జాతీయ స్థాయిలోచర్చలు వాదోప వాదాలుజరుగుతున్నాయి.సర్వసత్తాకప్రజాస్వామ్యలౌకికస్వామ్యవాధ లక్ష్యాలఅమలుతోనే సామాజిక ఆర్థిక న్యాయం సిద్ధిస్తుంది. ప్రపంచ చరిత్రలోనే అరుదైన అపురూప రాజ్యాంగాన్ని చట్టాలను రక్షించే పరిజ్ఞానం అవగాహన చైతన్య ము వచ్చినప్పుడేరాజ్యాంగ ఫలాలు పేదవర్గాలకుఅందుతాయి. చట్టాలు పేదవర్గాలకు చుట్టాలు అనే విశ్వసనీయత ప్రజల్లోనెలకొనే విధంగా ప్రభుత్వం వ్యవస్థాగత సంస్కరణలు చేపట్టాలి.

**రాజ్యాంగం ప్రగతిశీల పాలన**

ఏడు దశాబ్దాల స్వాతంత్ర్య చరిత్ర లో అధికారంలో వున్న పార్టీలు ప్రభుత్వాలు రాజ్యాంగ బద్దంగా పాలనా వ్యవహారాలను నిర్వహిస్తే, ఆశించిన ప్రజా సంక్షేమము సామాజిక ఆర్థికప్రగతిసిద్ధించేది.ప్రజలలోరాజ్యాంగ అంశాలు ఆర్టికల్స్ పట్ల అవగాహన పరిజ్ఞానంవుంటే ప్రగతిశీలసమాజముఆవిర్భవిస్తుంది.

నిజానికి రాజ్యాంగం గురించి తెలిస్తే ప్రజలు పాలకులను ప్రభుత్వ అధికారులను ప్రశ్నిస్తారు.పాలనలో పౌరుల సంపూర్ణ భాగస్వామ్యం పెరిగి రాజ్యాంగ పీఠికలో పేరుకొన్న స్వేచ్ఛ స్వాతంత్ర్యం సమానత్వం సిద్ధించిసామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో అందరికీ సమాన అవకాశాలు కలిగి సామాజిక న్యాయం పంపిణీ న్యాయం జరుగుతుంది. రాజ్యాంగం పట్ల అవగాహన పరిజ్ఞానం వున్న ప్రజలు అంటేఅధికారంలో వున్నరాజకీయ పార్టీకిఅధికారంలోవున్నప్రభుత్వాలకు పాలకవర్గాలకు ప్రభుత్వ యంత్రాంగానికిభయంనెలకొనిది .ప్రజాసమస్యల పరిష్కారదిశగా దృష్టి పెట్టకుండాప్రజలను" మాటల మాయా ప్రపంచంలోకి "నెట్టి వేస్తూ ప్రజల దృష్టిని సమస్యల పరిష్కారము కొరకు కాకుండా కాలయాపన చేస్తున్నారుసమయాన్నిదుర్వినియోగంచేస్తున్నారు.రాజ్యాంగంలో పేరుకొన్న సంక్షేమ రాజ్య స్థాపన సంక్షోభాలను నిలయం కావడం శోచనీయం

రాజ్యాంగం మేధావులులి దేశములోకొంత మందిమేధావులకు మాత్రమేరాజ్యాంగంమీదఅవగాహన వుంది..దేశములో రాజ్యాంగంపై సంపూర్ణఅవగాహనవున్నఅడ్వకేట్స్ సంఖ్యకొద్దిగానేవుంది.విద్యావంతుల మేధావుల రాజ్యాంగ నిపుణుల సూచనలు సలహాలు పాటించే పాలకులు ప్రభుత్వాలుఅధికారంలో వున్న రాజకీయ పార్టీలకు శ్రద్ధ లోపించింది.

**రాజకీయ పార్టీలు రాజ్యాంగం చట్టాలు శిక్షణ**

"రాజకీయ పార్టీలు తమ కార్యకర్తలకు రాజ్యాంగం చట్టాల పట్ల.శిక్షణ అవగాహన తరగతులు నిర్వహించాలి .రాజకీయపార్టీలురాజ్యాంగ పరిజ్ఞానంచట్టాలఉద్దేశ్యాలు వాటిఅమలుతీరుతెన్నులుసమాజము పైచట్టాలప్రభావంపైఅవగాహన పరిజ్ఞానం దేశ చరిత్ర సంస్కృతి భౌగోళిక వనరులు సహజవనరుల లభ్యత వినియోగం పై అవగాహన వున్న అభ్యర్థులకు ఎన్నికల్లోటికెట్లు ఇవ్వాలి . ప్రజల అభివృద్ధికి ఏమిచెయ్యాలి? ఎలా చేయాలి? ఎవరికోసం చెయ్యాలి? అన్న అంశాల మీద పరిజ్ఞానం వున్న వారే ప్రజా ప్రతినిధులుగా ఎన్నికై ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టతకు కృషి చెయ్యాలి.

**కుటుంభం యూనిట్ గా రాజ్యాంగ అవగాహన**

కుటుంబాన్నియూనిట్గాతీసుకోనితల్లితండ్రులుతమపిల్లలకురాజ్యాంగం మీద అవగాహన కలిగించాలి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 వసంతాలుపూర్తిచేసుకొన్నసందర్భంగా ప్రతి ఇంటి మీద జాతీయ జెండాను ఎగురవేసినట్లు ప్రభుత్వం ప్రతి ఇంటికి రాజ్యాంగాన్ని కానుకగా ఇవ్వాలి.

రాజ్యాంగం పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలి

విధ్యాసంస్తల్లో విద్యార్థి సంఘాల కు ఎన్నికలు నిర్వహించి విద్యార్థి దశ లోనే ప్రజాస్వామ్యం రాజ్యాంగముపైన అవగాహన చైతన్యం కలిగించాలి. ప్రభుత్వం కేజీటుపిజి వరకు రాజ్యాంగాన్ని పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలి

**నేదునూరి కనకయ్య**
**మాజీ కరస్పాండెంట్**
**జస్టిస్ కుమారయ్యా లా కాలేజీ**
**కరీంనగర్**
**9440245771**

# గురువులకు వందనాలు

అజ్ఞానాందకారాన్ని విజ్ఞాన రేఖలతో
విశ్వాన్ని విజయశిఖరాలకు
చేర్చే మా మంచి గురువులు జ్ఞాననేత్ర సంపన్నులకు
వందనం....! అభివందనం...!
జ్ఞానతరంగంలో గురుశిష్యుల
బంధంలో
అనుక్షణం ఒకరికొకరి గౌరవ
ఆధరాభిమానంతో మెలిగే
సౌశీల్యంలో
విషయ విశధీకరణలో విశ్వాన్ని
తెలుసుకొని
దేశాభివృద్ధిలో పరోపకారాన్ని
ప్రేరేపించే
గురువుల గురు పూజోత్సవానికి వందనం...!
అభివందనం...!
క్రమశిక్షణ, ఓర్పు, నేర్పు, ఎదుగుదల
ఒకటేమిటి సమస్త సద్గుణాలు
కలబోసే సంస్కార వంతులు
గురు బాధ్యతలో తరువును మించిన
త్యాగధనుల గురువుల
గురుపూజోత్సవానికి వందనం...!అభివందనం...!

పట్టుదల, ఆత్మస్థయిర్యం, విజయం అన్నింటిని
జీవధారగా అందిస్తూ
నేటి మేటి ఘనాపాటీలుగా
తీర్చిదిద్దుతూ
ఆచార్య దేవోభవ అంటూ
అంగరంగ వైభవంగా గౌరవాన్ని
పొందుతూ
దండిగా మెండు దీవెనలందించే
గురువులకు వందనం...!
అభివందనం...!
నా లక్ష్యసాధనలో
అలుపెరుగని చేయూతనిస్తూ
నా బతుకు ఎదురీతలో
కొండంత ధైర్యాన్నిస్తూ
నా ఆనంద వెల్లువల్లో ఆశీస్సుల పూల బాటనందిస్తూ
బాధ్యతల బరువుల్లో
ఆదర్శమార్గదర్శనాన్నిస్తూ
శిలలా ఉన్న నన్ను నిత్య చైతన్య దీప్తిలా చేసిన
నా గురు దేవుళ్ళందరికీ
గురుపూజోత్సవ వందనం...!
అభివందనాలు...!!.

చిందం అంకారపు సునీత , కరీంనగర్

# శ్రీ గురవే నమః

జ్ఞానమనే కుమ్మరి సారె తిప్పేవాడే గురువు!
బంకమన్ను మృణ్మయ పాత్రయినట్టు
పామరులు పండితులై ఆ చేతి వేళ్ల తాండవం
లోంచి శిష్య పరమాణువుల్లా పుట్టుకొస్తారు...
వామిలో సగం కాలిన కుండల్లె కాక వారిని
పరిపూర్ణంగా తీర్చి దిద్దటమే ఉత్తమ గురు
లక్షణం!
శిష్యుడి గురి లక్ష్యమైతే గురువు గురి శిష్యుడే
'దండం దశగుణం భవేత్' అని ఉలి దెబ్బకు
శిల శిల్పమైనట్టు, బెత్తం దెబ్బకు శిష్యుడు
ప్రయోజకుడౌతాడుజి
నల్లటి బోర్డు ఆకాశంలో తెల్లటి చుక్కల్లాంటి
జ్ఞానాక్షరాలు గురువు చేతి సుద్దముక్కలోంచి
ఉదయిస్తూ...
ఆ వేళ్ళు దారి చూపుతోంటే అనంత
జ్ఞానసంపద నదీ ప్రవాహంలా శిష్యుల్ని
పునీతం చేస్తూ ప్రవహిస్తుంది...
గురువు మస్తిష్కంలో మాటలు, మంత్రాల్లా
నాలుకపై నర్తిస్తుంటే శిష్యులు ముగ్ధులై విని
నేర్చుకొంటుంటారు...
ఏకలవ్యుడు గురువు ప్రతిమతోనే లక్ష్యాన్ని
సాధించినట్టు... గురుస్థానానికి ఎంతటి
విలువిస్తున్నాడన్న దాన్ని బట్టే శిష్యుడి ప్రగతి
ఆధారపడి ఉంటుంది!
అందుకే గురువాక్కు శిరోధార్యం!గురువాజ్ఞ
సుగ్రీవాజ్ఞ!!
( ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా )

భీమవరపు పురుషోత్తమ్, 9949800253

## వ్యాసకర్తలకు వినతి

రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలపై వ్యాసాలు పంపేవారు మీ వ్యాసాలను వీలైనత క్లుప్తంగా, వివరణాత్మకంగా, 350-400 ల పదాలకు పరిమితం అయి ఉండేలా చూడండి. పెద్ద వ్యాసాలను పరిశీలించనడం సాధ్యం కాకపోవచ్చని గ్రహించగలరు. వర్డ్ డాక్యుమెంట్, లేదా ఓపెన్ ఫైల్ లో, ఈ మెయిల్ కు మాత్రమే పంపగలరు.
mantalukathalu@gmail.com
-ఎడిటర్

# సిద్ధి పొందిన విద్యా తాపసి ముద్దు రామకృష్ణయ్య

## ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా



రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

ఉన్నత ప్రమాణాలు గల విద్యావేత్తగా, సమున్నత ఆశయాలు గల ఉత్కృష్ట వ్యక్తిగా, విద్యారంగానికి సక్రమ దిశా నిర్దేశం చేసేందుకు, నిరంతరం శ్రమించి, జీవితాన్ని విద్యారంగ అభివృద్ధికి అంకితం చేసి, లక్ష్యసాధనలో సిద్ధి పొంది, వినూత్న కార్యక్రమాల సృష్టికర్తగా, పేరెన్నికగన్న బహుముఖ ప్రజ్ఞాశాలి ముద్దు రామ కృష్ణయ్య (1907 అక్టోబర్ 18 -1985 అక్టోబర్ 21). ఆయన అవిభక్త కరీంనగర్ జిల్లాలో గోదావరి నదీ తీరాన వెలసి, నిరంతర వేద ఘోషతో, యజ్ఞ యాగాది హోమ దూమాధులతో, సనాతన సంప్రదాయాలకు అనాదిగా నిలయమైన, మంథని గ్రామంలో, 1907 అక్టోబర్ 18న సాంప్రదాయ పేద కుటుంబాన జన్మించారు.

సనాతన ఆచారాలను కాదని, మహా సముద్రాలు దాటి, ఖండాంతరాలలో తిరిగి, వేలాది మందికి క్రమశిక్షణాయుత, బాధ్యత పూర్ణమైన విద్య గురించి, పూర్ణ వ్యక్తిత్వ వికాసాన్ని కలిగించి, పూజ్య "పితాజీ" గా శిష్యకోటికి హృదయాలలో చెరగని ముద్ర వేసిన మహామనిషి రామకృష్ణయ్య. ఆంగ్ల విద్యను నేర్చుకోవడమే గొప్పనైన ఆ రోజుల్లో, జ్ఞాన సముపార్జన ధ్యేయంగా, కటిక దారిద్ర్యాన్ని మరిచి, ఉజ్వల విద్యారంగ భవిష్యత్తు కోసం పరితపించి, ఎన్నో బాలా రిష్టాలను ఎదుర్కొని, ఇంగ్లాండ్ వెళ్లి విద్యాభ్యాసం కోసం ఒక హోటల్ నౌకరుగా, చౌకీదారుగా పనిచేసిన కృషీవలుడు ఆయన.

అనంతర కాలంలో తన ప్రతిభకు మెరుగులు దిద్దుకుని, పర భాష పై పట్టు సాధించి, ప్రతిష్ఠాత్మక "బ్రిటిష్ బ్రాడ్కాస్టింగ్ కార్పొరేషన్" (బి. బి. సి) లో, న్యూస్ రీడర్ గా పని చేసిన ప్రతిభాశాలి. సిలోన్, బర్మా, ఇండోనేషియా, ఫిలిప్పైన్స్, అమెరికాలోని పలు రాష్ట్రాలు, ఫ్రాన్స్, ఇటలీ, ఈజిప్ట్, అరేబియా, రష్యా" లాంటి దేశాలు పర్యటించి అక్కడి విద్యను, సంస్కృతి సభ్యత లను, సాంప్రదాయాలను, క్షుణ్ణంగా పరిశీలించి, అనుభవాలను జ్ఞాపకాలను మదిలో నింపుకున్న విజ్ఞాన ఖని ఆయన. అనంతర కాలంలో భారత దేశానికి తిరిగి వచ్చి విజయవాడ "ఆల్ ఇండియా రేడియో"లో అసిస్టెంట్ డైరెక్టర్ గా పనిచేసి తన లక్ష్యం గమ్యం అది కాదని భావించి విద్యారంగాన్ని సమూలంగా మార్చాలని ఎంచి, ఆ రంగానికి సేవ చేయ కృత నిశ్చయుడు అయినారాయన. స్వీయ అభ్యర్థనపై రాష్ట్ర ప్రభుత్వ నిర్దేశానుసారం, నిజామాబాద్ జిల్లా విద్యాధికారిగా, తర్వాత వరంగల్ బీ.ఈ. డీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గా, పనిచేసి, రాష్ట్రంలో బహుళార్థ సాధక పాఠశాలల ప్రారంభించు, నూతన పథకం నేపథ్యంలో, నేటి జగిత్యాల జిల్లా కేంద్రంలో "మల్టీ పర్పస్" ( బహుళార్థసాధక ఉన్నత పాఠశాలల) ప్రిన్సిపల్ గా తానే స్వయంగా, కోరుకుని, 1958 - 59 విద్యా సంవత్సరంలో నియుక్తులు అయినారు.

"ఓల్డ్ హై స్కూల్" గా నేడు చిర పరిచితమైన జగిత్యాల బహుళార్థ సాధక ఉన్నత పాఠశాలలో ఆ రోజులలో "వందమంది ప్రజ్ఞా వంతులైన ఉపాధ్యాయ బృందానికి" మార్గ నిర్దేశం, "రెండు వేల మంది విద్యార్థులకు" విద్యా బోధన గరపడానికి అంకితభావంతో, చిత్తశుద్ధితో, సమయ పాలనతో, సాధికారత యుక్త, క్రణ శిక్షణతో పని చేశారంటే, అది సామాన్యమైన విషయమేమీ కాదు. అరుదైన వ్యక్తిత్వం, హాస్య భరిత ప్రసంగం, నిస్వార్థం, మానవత్వం, సౌమ్య సామాన్య జీవితం, నిరాడంబరం, మూర్తీభావించిన ముద్దుగారే ఆయన ఆదర్శ జీవితం, ఎన్నో జీవితాలను ప్రభావితం చేసి, బంగారు బాటలో పయనింప చేసింది. 26 - 6 - 1965 వరకు పదవీ విరమణ చేసే సమయం వరకు, వందలాది మంది విద్యార్థులను తీర్చి దిద్ది, వారి అభిమానానికి పాత్రుడై, ప్రేమాభిమానాలతో "పితాజీ" అని పిలిపించుకున్న ముద్దు రామకృష్ణయ్య, విద్యా బోధనతో పాటు పాఠశాల రూపురేఖలను మార్చారు.

"ఈత కొలను" నిర్మించి, అన్ని "తరగతి గదులలో", ఆనాడే "స్పీకర్ లను" అమర్చి, పెద్ద కంట్రోల్ పెట్టెలను తన గదిలో



అమర్చి, అక్కడి నుండే అంటే తన చాంబర్ నుండి, "నేరుగా ప్రత్యేక విద్యార్థితో మాట్లాడే", ఆధునిక సాంకేతిక పోకడలు ఆనాడే ప్రవేశ పెట్టి ఆచరించిన, పితాజీ అమూల్య సేవలకు గుర్తింపుగా, జ్ఞాపకంగా, కృతజ్ఞతా పూర్వకంగా, రామకృష్ణయ్య "శత జయంతి వేడుకలను" ఘనంగా నిర్వహించారు. అదే స్ఫూర్తితో రామకృష్ణయ్య శిష్యుడైన, గత జగిత్యాల మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం విగ్రహ దాతగా, జగిత్యాల ఓల్డ్ హై స్కూల్ లో 2010 వ సంవత్సరం సెప్టెంబర్ 7వ తేదీ మంగళవారం "పితాజీ" "విగ్రహావిష్కరణ" గావించారు. రామకృష్ణయ్య ప్రియ శిష్యుడైన సూరజ్ శివ శంకర్ నిర్వహణలో, నాటి మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం అధ్యక్షతన, జిల్లాకు చెందిన ఉన్నత విద్యాశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విగ్రహ ఆవిష్కర్తగా, జగిత్యాల ఎమ్మెల్యే ఎలగందుల రమణ, మాజీ మంత్రి తాడిపర్తి జీవన్ రెడ్డి, నాటి జగిత్యాల ఆర్. డి. ఓ అమయ్ కుమార్, కరీంనగర్ జిల్లా విద్యాశాఖ అధికారి రమేశ్వర్ రాజు అదిగా ప్రముఖులు కార్యక్రమంలో భాగస్వాములై రామకృష్ణయ్యకు ఘన నివాళులు అర్పించారు, అరుదైన గౌరవం కల్పించారు.

## విద్యుత్తు వినియోగదారులకు విద్యుత్ శాఖ భద్రతా సూచనలు




**జగిత్యాల సెప్టెంబర్ 04 (ప్రజామంటలు):** నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్, వరంగల్ లోని , జగిత్యాల సర్కిల్ పరిధిలో బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీవర్షాలకు తోడు సెప్టెంబర్ 4 నుండి 9 వరకు వాతావరణ శాఖ భారీవర్షాలు ఉంటాయని అంచనా ల నేపథ్యంలో, వినియోగదారులు విద్యుత్ పట్ల జాగ్రత్త గా ఉండాలని, ఈ. సాలియా నాయక్ , సూపరింటెండింగ్ ఇంజనీర్, జగిత్యాల తెలిపారు. వర్షాలు కురుస్తున్నప్పుడు తడిసిన విద్యుత్ స్తంభాల స్టేవైరు/సపోర్టు వైరును మరియు స్తంభాలను , తడిచిన విద్యుత్ ఉపకరణాలను తాకరాదు. తెగిపడిన, వేలాడుతున్న, వదులుగా మరియు తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను తాకరాదు మరియు గమనించిన వెంటనే సంబందిత విద్యుత్ సిబ్బందికి తెలియచేయగలరు. బట్టలు ఆరవేసే జి.ఏ దండెము వైర్ల పై నుండి విద్యుత్ వైర్లు వెల్లడం వలన విద్యుత్ వైర్ల లో ఇన్సులేషన్ సరిగ్గా లేకపోవడం వలన దండెములకు విద్యుత్ సరఫరా అయ్యి షాక్ గురయ్యే ప్రమాదం ఉందని, కనుక ప్లాస్టిక్ దండెములను ఉపయోగించాలని కోరారు.అలాగే ఇంటి ముందు రేకులకు కూడా విద్యుత్ సరఫరా అయ్యే ప్రమాదం ఉందని వివరించారు. కనుక విద్యుత్ సరఫరా వైర్లను ఎట్టి పరిస్థితుల్లో దండెం లకు, రేకులకు తగలకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. ముఖ్యంగా రైతు సోదరులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం, వ్యవసాయ పంపు సెట్లను వినియోగించినప్పుడు కరెంటు మోటార్లు, ఫుట్ వాల్వులు, సర్వీసు వైర్లకు ఇన్సులేషన్ విద్యుత్ ప్రసారం జరిగి ప్రమాదాలు జరుగుతున్నాయి. కావున, కరెంటు మోటార్లను కాని, పైపులను కాని, ఫుట్ వాల్వులను కాని ఏమరపాటుతో తాకకూడదు. వ్యవ సాయ పంపుసెట్లను మరియు స్టార్టర్లను విధిగా ఎర్త్ చేయవలెను. విద్యుత్ ప్రమాదాలు ఎర్త్ చేయబడని పరికరాల వల్లే జరుగుతాయి. ఎర్త్ చేయబడని మోటార్లు, స్టార్టర్లు, జి.ఐ. పైపులు మరియు ఫుట్ వాల్వు తాకడం అత్యంత ప్రమాదకరం. ఎర్తింగ్ అనేది చాలా సులభంగా చేసుకోవచ్చు. రైతులు, వినియోగదారులు స్వయంగా తమ సొంత కరెంట్ పనులను చేసుకొని నిండు ప్రాణాలు కోల్పోతున్నారని, చాల బాధాకరమని, అర్హత కలిగిన ఎలెక్ట్రిషియన్ తో పనులు చేసుకోగలని విజ్ఞప్తి చేస్తున్నారు. చాల యాజమానులు పశువులను మేతకు తీసుకువెళ్ళినప్పుడు కరెంట్ ట్రాన్స్ఫార్మర్లు , స్థంబాలు దగ్గరికి వెళ్లకుండా కాపరి వాళ్ళు జాగ్రత్త వహించాలని కోరారు. ఇంటి వైరింగ్ కు సరైన ఎర్తింగ్ చేయండి మరియు నాణ్యమైన ప్లగ్గులు మరియు సెల్ ఫోన్ చార్జర్లను ఉపయోగించండి. ట్రాన్స్ ఫార్మర్ల వద్ద అనధికారంగా ఫ్యూజులు మార్చడం, రిపేరుచేయడం, ఎబి స్విచ్లు ఆపరేట్ చేయడం మరియు కాలిన తీగలను సరిచేయడం ప్రమాదకరం. మోటారు రిపేరు తెలిసిన వారిచేతనే రిపేర్లు చేయించండి. వ్యవసాయ మోటార్లకు మరియు గృహాలలో అతుకులు (జయింట్స్) లేని సర్వీసు వైరును మాత్రమే ఉప యోగించండి. సెల్ ఫోన్ ఛార్జింగ్ పెట్టి తడి చేతులతో తాకి మాట్లాడం వలన షాక్ కు గురై చనిపోతున్నారు. దయచేసి చార్జింగ్ బంద్ చేసి మాట్లాడవలసిందిగా వినియోగదారులను కోరడమైనది. ఎవరికైనా పొరపాటున కరెంట్ షాక్ సంభవిస్తే దగ్గరలోని వ్యక్తులు షాక్ కు గురైన వ్యక్తిని రక్షించాలన్న ఆతృతతో ప్రమాదం సంభవించిన వ్యక్తిని ముట్టుకోరాదు. షాక్ కు గురైన వ్యక్తిని వేరు చేయడానికి విద్యుత్ ప్రవహించని (కర్ర, ప్లాస్టిక్ లాంటి) వస్తువులను వాడడమే సరియైన పరిష్కారం. వినియోగదారుల గృహాలలోని నాణ్యమైన వైరింగ్ లేకపోవడం వల్ల , నాసిరకం విద్యుత్ పరికరాలు వాడటం వలన, రైతులు స్విచ్ బోర్డు/మోటార్ స్టార్టర్ ల దగ్గర భద్రత ప్రమాణాలు (ఎర్తింగ్) పాటించక పోవడం వలన విద్యుత్ ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయని అన్నారు. గ్రామీణ వినియోగదారులు తమ పరిధిలోని క్షేత్ర స్థాయి విద్యుత్ సిబ్బంది లైన్మెన్, లైన్ ఇన్స్పెక్టర్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ మరియు సబ్ ఇంజనీర్ , సెక్షన్ ఆఫీసర్ గార్లను సంప్రదించి వారి సేవలను పొందండి. మీ నెలవారీ కరెంట్ బిల్లులో ముద్రించిన ఏఈ ఫోన్ నెంబర్ ముద్రించి ఉంటుంది . ఆ నెంబర్ ను సంప్రదించి సేవలు పొందవచ్చు. విద్యుత్ అంతరాయానికి సంబంధించిన సమస్యలు ఉంటే ప్రజలు వాటి పరిష్కారం కోసం విద్యుత్ శాఖ ఏర్పాటు చేసిన 1912, 18004250028 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చు .

## ఇంటింటా ఘనంగా ముగిసిన శ్రీ లలితా సహస్రనామ పారాయణం





**జగిత్యాల సెప్టెంబర్ 4 (ప్రజా మంటలు) :** శ్రీ అభయంజ నే య స్వామి దేవాలయం వారి శ్రావణ మాస ఉత్సవాలలో భాగంగా ఇంటింటా శ్రీ లలితా సహస్రనామ పారాయణం దిగ్విజయంగా పూర్త యిన సంధర్భంగా, ఈ రోజు ముగింపు కార్యక్రమం, ఏర్పాటు చేశారు. సాయింత్రం సామూహిక శ్రీ లలితా సహస్రనామ పారాయణం, హనుమాన్ చాలీసా పారాయణం, శివ అస్టోత్తర స్తోత్రం,అనంతరం, దాతల, భక్తుల స్పందన, దాతలకు జ్ఞాపికలు ప్రధానం,అనంతరం భక్తులు, దాతలు అందరికీ అల్పాహారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమము లో అద్యక్ష కార్యవర్గం భక్తులు మాతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారని సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం తెలిపారు.

## అంతర్జాతీయ కబడ్డీ పోటీల్లో సిల్వర్ మెడల్ గ్రహీతకు ఘనంగా సత్కారం



**సారంగాపూర్ సెప్టెంబర్ 4 (ప్రజా మంటలు) :** మండల పెంబట్ల గ్రామానికి చెందిన రామగిరి సిద్ధార్థ అండర్ 14 అంతర్జాతీయ కబ్బడ్డి టోర్నమెంట్ లో సత్తా చాటి సిల్వర్ మెడల్ సాధించగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంతసురేష్ జగిత్యాల బిడ్డ అంతర్జాతీయ స్థాయిలో పతకం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ముందు ముందు మరెన్నో విజయాలు సాధించి మన జిల్లాకు గొప్ప పేరు తేవాలని భవిష్యత్తులో సిద్ధార్థకు అన్ని రకాలుగా సాయం చేస్తామని అన్నారు...ఈ కార్యక్రమంలో జిల్లా మున్నూరుకాపు సంఘం వొడ్నాల రాజశేఖర్,తెలు రాజు,నరేష్, ప్రమోద్,ఆశన్న,రాజన్న,బండారి వెంకటేష్, బాధినేనీ రవి, వెంకటేష్, రామగిరి రాజిరెడ్డి, చుక్క దుబ్బన్న,దొంగ రాజేందర్ మునూరుకాపు కూలబంధవులు పాల్గొన్నారు...

## కల్లూరు బ్రిడ్జి సందర్శించిన జువ్వాడి నర్సింగరావు



**కోరుట్ల సెప్టెంబర్ 04 (ప్రజామంటలు):** కోరుట్ల మండలం కల్లూరు గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న కల్లూరు బ్రిడ్జిని సందర్శించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు. ఇట్టి బ్రిడ్జి కారణంగా పైడిమడుగు, మాదాపూర్ జోగినిపల్లి, సర్పరాజు పల్లి గ్రామాలకు రాకపోకలు స్తంభించిపోయాయి. ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్ తో మాట్లాడి బ్రిడ్జి నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, ఉపాధ్యక్షులు నయీమ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ సత్యనారాయణ, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజిరెడ్డి, వైస్ ఛైర్మెన్ వెంకటేష్ గౌడ్, ఎంబేరి నాగభూషణం, నాయకులు అన్నం అనిల్, పుప్పాల ప్రభాకర్, కరుణాకర్ రావు, ప్రతాప్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కల్లూరు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నం రాంరెడ్డికి ఉత్తమ టీచర్ అవార్డు



**జగిత్యాల సెప్టెంబర్ 04 (ప్రజా మంటలు) :** జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల హెచ్ఎం ఎన్న0 రాంరెడ్డికి జగిత్యాల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. పోరండ్ల. ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాలుగా పని చేస్తున్న రాంరెడ్డి కి ప్రతి ఏటా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఇచ్చే ఉత్తమ టీచర్ అవార్డు నేడు అందుకొనున్నారు. నిత్యం ఉపాధ్యాయుల సమస్యల పట్ల పోరాడుతూ ఆదర్శంగా నిలుస్తూ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకుంటున్న రాంరెడ్డిని పలువురు అభినందించారు.

## గత దశాబ్ద కాలంలో ప్రకృతి వైపరీత్యాలప్పుడు ప్రభుత్వాలు ఆదుకున్న దాఖలాలు లేవు

### పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**జగిత్యాల సెప్టెంబర్ 04 (ప్రజామంటలు):** గత దశాబ్ద కాలంగా ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడినప్పుడు గత ప్రభుత్వం ఆదుకున్న దాఖలా లేవని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జీవన్ రెడ్డి మాట్లాడుతూ....ప్రకృతి వైపరీత్యాలతో రాష్ట్రం అంతటా వరద ఉధృతి తో అతలాకూతలం అవుతుందని, సీఎం రేవంత్ సహచర మంత్రులు సభ్యులు స్థానకంగా పరిస్థితి పరిశీలన చేసి సహాయక చర్యలు చేపట్టాలని నిర్ణయించుకొని ఆ దిశగా ముందుకు వెళు తున్నారన్నారు. ఆర్థిక చేదోడు ఆదుకోవాలనే భవన, ఇండ్లు కూలిపోయిన వరికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, పంటలు నష్టపోయినా రైతులకు ఎకరాకు 10 వేలు, ఆస్తి నష్టం తో పాటు ప్రాణ నష్టం కు 5 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించిందని గుర్తు చేశారు. దశాబ్ద కాలంలో ప్రకృతి వైపరీత్యాల నష్టం పై ప్రభుత్వం ఆదుకున్న ఉదాంతం నేను గమనించలేదని పేర్కొన్నారు. రోళ్ళవాగు వరద తో ఇసుక బ్లీచ్ అయిన ఒక రూపాయి పైస అందించలేదని తెలిపారు. రాష్ట్రం ప్రభుత్వం తక్షణమే సాయం, ఆర్థిక సాయం, చేయడం ప్రతిపక్షాలు జీర్ణించుకోలేక పోతున్నారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఏమి చేశారు అనేది ఆత్మ విమర్శలు చేసుకోవాలి ప్రతిపక్షం అంటే విమర్శలు మాత్రమే కాదని గుర్తు చేసారు. కేసీఆర్ స్వయంగా పర్యటించకపోవడం, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విట్టర్ ద్వారా విమర్శలు చేయడం విచారకరమన్నారు. కేటీఆర్ విదేశీ యాత్ర రద్దు చేసుకొని చర్యలు చేపట్టల్సిన అవసరం ఉండే. కని ఎక్స్ వేదికకే పరిమితం అయ్యారని పేర్కొన్నారు. హైడ్రా ఏర్పాటు తో హైదరాబాద్ నాగర పరిధిలో జలషయాలు పరిరక్షణ కు చర్యలు గైకొంటే ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ హైడ్రా లాంటి వ్యవస్థ జిల్లా పరిధిలోకి రావాలని ప్రజానీకం కోరుకోవడం తో సీఎం రేవంత్ అక్రమణల తొలగింపు పరిరక్షణ కు చర్యలు చేపడుతామని ప్రకటించడం పై హర్షం వ్యక్తం చేస్తున్నా అన్నారు. ఖమ్మం మున్నరు వాగు ఆక్రమణతో ఆ పరిస్థితి వచ్చింది. ఆక్రమణ లతో వరద ఉద్రితిని తట్టుకునే పరిస్థితి ఉండదని తెలిపారు. భవిష్యత్ లో ఇలాంటి ఉపాద్రవాలు కలగకుండా హైడ్రా లాంటి వ్యవస్థ ఏర్పాటు చర్యలు చేపట్టడం భవిష్యత్ తరాలకు శుభసూచకమన్నారు. పదివేల ప్రకటన తక్షణ సాయం. మృతుల కుటుంబలకు 5 లక్షలు ప్రకటించింది. నష్టం పదివేల కొట్లు ఉంటుందని అంచన అని గుర్తు చేశారు. పరిహారం కనీసం 5 వేల కోట్ల అయిన గ్రాంట్ గా కల్పించాలి. సహాయక చర్యలకు తోడ్పాడాలని పిలుపునిచ్చారు. బీఆరెస్ నాయకులు బిజెపి నాయకులు మాట్లాడే ముందు ఆలోచన చేసుకోవాలన్నారు. ప్రభుత్వ యంత్రాంగం మొత్తం వరదల సమయంలో నిమగ్నం అయి ఉన్నారు. ప్రతిపక్షం రాజకీయ విమర్శలకు తావివ్వకుండా సలహాలు సూచనలు ఇవ్వండి.కిషన్ రెడ్డి బండి సంజయ్ లు గ్రాంట్ కొరకు చొరవ చూపాలన్నారు.

## పెద్దాపూర్ గురుకుల పాఠశాలను సందర్శించిన జువ్వాడి నర్సింగరావు



**కోరుట్ల సెప్టెంబర్ 04 (ప్రజామంటలు):** కోరుట్ల నియోజకవర్గం పెద్దాపూర్ గ్రామంలో గల గురుకుల పాఠశాలను మంగళవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గత రెండు నెలలుగా వరుస సంఘటనలతో ఇద్దరు విద్యార్థులు మృతి చెందగా 15 రోజుల క్రితం డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పాఠశాలను సందర్శించి సౌకర్యాల విషయంలో ప్రభుత్వం నుండి అన్ని రకాల వసతులు కల్పిస్తామని తెలిపారు. ఇందులో భాగంగా పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా వచ్చిన డబుల్ కాట్ బెడ్స్ డెస్క్ లను జువ్వాడి నర్సింగరావు సందర్శించారు.భవనంలో విద్యార్థులు పడుకోవడానికి బెడ్లు ఇతర సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గురుకుల పాఠశాలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఈ కార్యక్రమంలో మెటుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నం అనిల్, శీలం వేణుగోపాల్, కరుణాకర్ రావు, కాంగ్రెస్ పార్టీ వివిధ హొదాల నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీతాఫల్మండి ప్రాంతంలో కలుషిత తాగునీరు సరఫరా స్థానికుల ఆందోళన



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 04 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ సీతాఫల్మండి ప్రాంతంలో గత గత కొద్దిరోజులుగా కలుషిత తాగునీరు సరఫరా అవుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయమై విశ్వశాంతి యువజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక నాయకులు వాటర్ వర్క్స్ ఏఈ వరుణ్ రాజ్ ని బుధవారం కలిసి సమస్యపై వినతిపత్రం సమర్పించారు. వర్షం కురిసిన సమయంలో వర్షపు నీరు తాగునీరు తో కలిసి నల్లాల ద్వారా కలుషితమైన వాటర్ వస్తుందని ఏఈకి వివరించారు. వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఏఈ వరుణ్ రాజ్ హామీ ఇచ్చారు. వెంటనే స్పందించిన ఏఈ వరుణ్ రాజ్ ను స్థానికులు శాలువాతో సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రేణుక ఎల్లమ్మ ఆలయ అధ్యక్షుడు ఎం సీతారాం సభ్యులు రాజమౌళి గోవింద్ లక్ష్మణ్, మొగిలయ్య లు ఉన్నారు

## ఉపాధ్యాయ దినోత్సవసందర్భంగా....

### గురువులకు వందనాలు

అజ్ఞానాంధకారాన్ని విజ్ఞాన రేఖలతో
విశ్వాన్ని విజయశిఖరాలకు
చేర్చే మా మంచి గురువులు జ్ఞాననేత్ర సంపన్నులకు
వందనం....! అభివందనం...!

జ్ఞానతరంగంలో గురుశిష్యుల
బంధంలో
అనుక్షణం ఒకరికొకరి గౌరవ
ఆధరాభిమానంతో మెలిగే
సౌశీల్యంలో
విషయ విశధీకరణలో విశ్వాన్ని
తెలుసుకొని
దేశాభివృద్ధిలో పరోపకారాన్ని
ప్రేరేపించే
గురువుల గురుపూజోత్సవానికి వందనం...!
అభివందనం...!

క్రమశిక్షణ, ఓర్పు, నేర్పు, ఎదుగుదల
ఒకటేమిటి సమస్త సద్గుణాలు
కలబోసే సంస్కార వంతులు
గురు బాధ్యతలో తరువును మించిన
త్యాగధనుల గురువుల
గురుపూజోత్సవానికి వందనం...!
అభివందనం...!

పట్టుదల, ఆత్మస్థయిర్యం, విజయం అన్నింటిని
జీవధారగా అందిస్తూ
నేటి మేటి ఘనాపాటీలుగా
తీర్చిదిద్దుతూ
ఆచార్య దేవోభవ అంటూ
అంగరంగ వైభవంగా గౌరవాన్ని
పొందుతూ
దండిగా మెండు దీవెనలందించే
గురువులకు వందనం...!
అభివందనం...!

నా లక్ష్యసాధనలో
అలుపెరుగని చేయూతనిస్తూ
నా బతుకు ఎదురీతలో
కొండంత ధైర్యాన్నిస్తూ
నా ఆనంద వెల్లువల్లో ఆశీస్సుల పూల బాటనందిస్తూ
బాధ్యతల బరువుల్లో
ఆదర్శ మార్గదర్శనాన్నిస్తూ
శిలలా ఉన్న నన్ను నిత్య చైతన్య దీప్తిలా చేసిన
నా గురు దేవుళ్ళందరికీ
గురుపూజోత్సవ వందనం...!
అభివందనాలు...!!.



రచన :
డా. చిందం అంకారపు సునీత
కరీంనగర్

# విద్యుత్ ఉద్యోగుల పదోన్నతులపై న్యాయ విచారణ చెయ్యాలి

## విద్యుత్ సౌధ ముందు ఓసి, బిసి సంఘాల మహాధర్నా



**విద్యుత్ సౌదా, ఖైరతాబాద్ సెప్టెంబర్ 04 (ప్రజామంటలు):** తెలంగాణ విద్యుత్ సంస్థలైన ట్రాన్స్కో, జెన్కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ సంస్థల్లో పనిచేస్తున్న వేలాది మంది బీసీ, ఓసి ఉద్యోగులు విద్యుత్ సౌద ముందు మహాధర్నా నిర్వహించడం జరిగింది. విద్యుత్ సంస్థల్లో బీసీ, ఓసి ఉద్యోగులకు నష్టం కలిగించే విధంగా ప్రభుత్వ ఆదేశాలను, సుప్రీంకోర్టు, హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయకుండా గత కొన్ని సంవత్సరాలుగా కండిషన్ల పేరు మీద పదోన్నతులు కల్పిస్తున్నారు. యాజమాన్యాల తీరును వ్యతిరేకిస్తూ విద్యుత్ సంస్థల్లో 35 వేలకు పైగా పనిచేస్తున్న బీసీ, ఓసి ఉద్యోగులకు సత్వరం న్యాయం కోసం ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మరియు ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్ ప్రత్యేక చొరవ చూపి విద్యుత్ సంస్థల్లో అపరిష్కృతంగా ఉన్న క్రింది అంశాలను వెంటనే పరిష్కరించాలని మహా ధర్నా డిమాండ్ చేస్తుంది. లేని పక్షంలో విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న బీసీ, ఓసీ ఉద్యోగులు సమ్మె చేయడానికి వెనుకాడే పరిస్థితి లేదని మహాసభ ముక్తకంఠంతో నినదించింది.

### డిమాండ్స్:

(1) విద్యుత్ సంస్థల్లో కండిషన్ల పేరుపై కల్పిస్తున్న పదోన్నతులపై హైకోర్టు సెట్టింగ్ జడ్జి లేదా జ్యుడిషియల్ ఎంక్వయిరీ జరిపించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. (2) విద్యుత్ సంస్థల్లో జూన్ 2, 2014 నుండి కల్పించిన అన్ని పదోన్నతులను ప్రభుత్వ ఆదేశం ప్రకారం వెంటనే పదోన్నతులు కల్పించాలన్నారు. (3) విద్యుత్ సంస్థల్లో నేరుగా నియమించబడుతున్న ఉద్యోగుల సీనియారిటీని మెరిట్ ఆధారంగా రెగ్యులేషన్ 26 (ఏ) పార్ట్-2 మరియు స్టేట్ సబార్డినేట్ సర్వీస్ రూల్స్ 33 (b) & 36 (i%) ప్రకారం నిర్ధారించి తుది సీనియారిటీలను ప్రకటించాలని విద్యుత్ సంస్థల్లో జూనియర్ లైన్మెన్ స్థాయి నుండి చీఫ్ ఇంజనీర్ స్థాయి వరకు అన్ని కేడర్లలో తుది సీనియారిటీలను వెంటనే ప్రకటించి ఉద్యోగులకు తెలియజేయాలని అన్నారు. విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిజన్ ఉద్యోగులకు ఏపీ ఎస్ఇబి రూల్స్ వర్తింపజేసి విద్యా అర్హతల ఆధారంగా పదోన్నతులు కల్పించాలన్నారు. జగిత్యాల జిల్లా నుండి ఈ కార్యక్రమంలో ఓ సి, బి.సి. నాయకులు అశోక్ రెడ్డి, రహీం, శ్రీధర్, ప్రమోద్, ప్రసాద్, వరుణ్ కుమార్, శంకర్, శ్రీనివాస్ రెడ్డి, గంగన్న, రాజమల్లు, మధు, గంగారెడ్డి, శ్రీహర్ష, శేఖర్, శ్రీనాథ్, జగదీష్, ఆబిద్, అజీజ్ లు పాల్గొన్నారు.

# వినాయక చవితి వేడుకలు శాంతియుతంగా నిర్వహించుకోవాలి

## మెటుపల్లి డిఎస్పీ ఉమా మహేశ్వర్ రావు



**కోరుట్ల సెప్టెంబర్ 04 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో వినాయక చవితి ఉత్సవాలు సామరస్యం, సమన్వయంతో శాంతియుతంగా జరుపుకోవాలని మెటుపల్లి డిఎస్పీ ఉమా మహేశ్వర్ రావు ప్రజలకు సూచించారు. మంగళవారం కోరుట్ల పట్టణంలోని వాసవీ కళ్యాణ భవనంలో కోరుట్ల సర్కిల్ పరిధిలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం నిర్వాహకుల సమన్వయ సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించి, ప్రజలకు ఎలాంటి ఆటంకం కలిగించకుండా చూడాలని ఆయన కోరారు. రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలు శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని అన్నారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ శాఖ తరఫున ముందస్తు చర్యలు తీసుకుంటామన్నారు. గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని వర్గాల ప్రజలు సహకరించాలన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు విగ్రహాల ఏర్పాటుకు అవసరమైన అనుమతులు తీసుకోవాలన్నారు. వినాయక విగ్రహాల ఏర్పాటు కోసం నిర్వాహకులు సంబంధిత ఆన్లైన్ పోర్టల్లో అన్ని వివరాలు పొందుపరిచి, అప్లికేషన్ ను సంబంధిత పోలీస్‌స్టేషనలో అందజేయాలని ఆయన సూచించారు. మండప వివరాలను పోలీసు అధికారులకు వివరాలు సమర్పించాలని అన్నారు. మండప నిర్వాహకులు విధిగా అనుమతి పొందాలని, నిమజ్జన సమయంలో డీజే వినియోగించవద్దన్నారు. శాంతియుత వాతావరణంలో ఎవరికీ ఇబ్బందులు కలగకుండా భక్తి భావంతో పండగ జరుపుకోవాలన్నారు. నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించడానికి యువత సహకరించాలన్నారు. విద్యుత్తు, పంచాయతీ, పురపాలక అధికారులతో సమన్వయం చేసుకొని నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షిస్తామన్నారు. యువతకు ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా పోలీసులను సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, కోరుట్ల సిఐ సురేష్ బాబు, ఎస్సైలు శ్రీకాంత్, శ్వేత, మేడిపల్లి ఎస్సై శ్యామ్ రాజ్, కథలాపుర్ ఎస్సై నవీన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మడిపల్లి చెరువు ను కాపాడండి మహాప్రభో...!

- కబ్జాకు గురయిన భూమిని వెనక్కి తీసుకోవాలి
- గండి పూడ్చాలని ఎమ్మార్వో కు వినతి
- మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేకమళ్ల అశోక్



**జమ్మికుంట సెప్టెంబర్ 04 (ప్రజామంటలు):** జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామ పెద్ద చెరువు మడిపల్లి-అంకుశపూర్ ప్రధాన రహదారిని ఆనుకొని ఉన్న చెరువు దొరల హయాంలో అమాయక రైతులకు అమ్మి వాటిని పట్టా భూములుగా మార్చటం జరిగిందని. చెరువు ను కొన్నటువంటి అమాయక రైతులు మావి పట్టా భూములని మేము వ్యవసాయం చేసుకుంటామని అధికారులను తప్పుదోవ పట్టిస్తూ చెరువు నిర్మాణం జరిగినప్పుడు ఉన్నటువంటి తూము ఉండగా గత ప్రభుత్వ పెద్దల సహకారంతో ప్రత్యేకంగా అంకుషాపూర్ రోడ్డున చెరువుకు పెద్ద గండి పెట్టి చెరువులో చుక్క నీరు కూడా ఉండకుండా చేస్తున్నటువంటి దుస్థితి మడిపల్లి చెరువుకు ఏర్పడింది. రాష్ట్రవ్యాప్తంగా విపరీతమైనటువంటి వర్షాలు కురుస్తున్నప్పటికీ చెరువులు కుంటలు నిండి జలకలాడుతూ ఉంటే మడిపల్లి చెరువు మాత్రం విలవిల వాడిపోతున్నది. దీనంతటికీ కారణం ప్రత్యేకంగా చెరువుకు గండిపెట్టి పడ్డ నీరు పడ్డట్లే పోయేటట్లుగా అధికారులతో కుమ్మక్కై చేసినటువంటి పరిస్థితి. దీన్ని గ్రహించినటువంటి రైతుల సంక్షేమం కోసం మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేకమళ్ళ అశోక్ బుధవారం జమ్మికుంట తహసిల్దార్ రమేష్ బాబుకి వినతి పత్రం సమర్పించారు. ముఖ్యంగా నూతనంగా చెరువుకు పెట్టిన గండిని పూడ్చాలని, అమాయక రైతుల నుండి కబ్జాకు గురి అయిన చెరువు భూమిని స్వాధీనం చేసుకోవాలని అవసరమైతే హైడ్రా చట్టాన్ని ఉపయోగించి తక్షణమే చర్యలు తీసుకోవాలని వినతి పత్రం సమర్పించారు. ఒకవేళ తక్షణ చర్యలు తీసుకోనట్లయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి విషయాన్ని తీసుకెళ్తామని కోరారు.

# చెరువులు, కుంటలు, వాగుల పరివాహక ప్రాంతాన్ని రక్షించి గంగపుత్రులను అదుకోవాలి

## ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్



**కోరుట్ల సెప్టెంబర్ 04 (ప్రజామంటలు):** చెరువులను కుంటలను వాగు పరివాహక ప్రాంతాన్ని రక్షించాలని వాటిపై ఆదారపడి జీవిస్తున్న గంగపుత్రుల జీవనోపాధి పై దెబ్బ తీసేలా శిఖం భూముల్లో కబ్జాలకు పాల్పడిన ఎంతటి వారినైనా శిక్షించాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని తాళ్లచెరువును కోరుట్ల డెవలప్మెంట్ ఫోరమ్ అధ్యక్షులు చెన్న విశ్వనాథంతో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా పేట భాస్కర్, చెన్న విశ్వనాథంలు మాట్లాడుతూ పట్టణ ప్రజల దాహార్తిని తీర్చే మంచి నీటి సరస్సుగా ప్రసిద్ధి గాంచిన తాళ్లచెరువును చిన్నబిన్నం చేశారని, ఆరువై ఎకరాల చెరువును ఇరువైఐదు ఎకరాలకు తీసుకవచ్చారని, ఆక్రమ నిర్మాణాలతో గంగపుత్రుల జీవనోపాధికి భంగం వాటిల్లిందని, ప్రజలు భూములు కోనుగోలు చేసేటప్పుడు ఎలాంటి భూమే తెలుసుకోవాలని శిఖం, ఎఫ్ టి ఎల్, బఫార్ జోన్, వాగు పరివాహక, వ్యవసాయ, ప్రభుత్వ భూముల అని తెలుసుకున్నకే కోనుగోలు చేయాలని లేకపోతే ఆక్రమ నిర్మాణాల వల్ల ఇలాంటి వరదల ఇబ్బందులు తప్పవన్నారు. ఈవిషయంలో చెరువుల రక్షణకై హైడ్రా తరహా చట్టం పట్టణంలో అమలు చేయాలని కోరుతూ కోరుట్ల ఆర్డీవో సూపరింటెండెంట్ ముత్యాల శ్రీనివాస్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఫోరమ్ నాయకులు చింత భూమేశ్వర్,యెన్నం రాధ,షాహేద్ మహ్మద్ షేక్, నియోజకవర్గ పిసర్మేన్ అధ్యక్షులు ఇట్యాల రాజేందర్, గంగపుత్ర సంఘం నాయకులు ఇల్లుటపు గంగనర్సయ్య, జుంబర్తి రమేష్, కుట్టాల లక్ష్మీ నారాయణ, సిరికొండ రాము, పల్లికొండ ప్రవీణ్, జుంబర్తి రాము, దేశవేని మోహన్, పందిరి శ్రీనివాస్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సాహితి ఫౌండేషన్ ఆధ్వర్యంలో...

- పోటీ పరీక్షలపై ఉచిత అవగాహన సదస్సు
- నిరుద్యోగులకు అండగా ఉండడమే మా లక్ష్యం
- ఫౌండేషన్ చైర్మన్ రాముల కుమార్





**జమ్మికుంట సెప్టెంబర్ 04 (ప్రజామంటలు):** దేశంలో నిరుద్యోగిత విపరీతంగా పెరిగిందని నిరుద్యోగులకు అండగా నిలిచేందుకు సాహితీ ఫౌండేషన్ (ఎన్జీవో) ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్న విషయం తెలిసిందేనని ఫౌండేషన్ చైర్మన్ రాముల కుమార్ తెలిపారు.దీనిలో భాగంగా ప్రముఖ విద్యావేత్త విన్నర్స్ పబ్లికేషన్స్ అధినేత ప్రసన్న హరికృష్ణ గారి చే గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థ కరీంనగర్ లో నిరుద్యోగులకు ముఖ్యంగా గ్రూప్ 2,3,ఎస్సై, పిసి, టెట్, డి ఎస్ సి అభ్యర్థులకు ఉచిత అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని. ఈ కార్యక్రమానికి హాజరైన నిరుద్యోగులకు విన్నర్స్ పబ్లికేషన్ సంబంధించి ఆన్లైన్ కోచింగ్ ఉచితంగా ఇవ్వబడునని, సదస్సుకు హాజరైన విద్యార్థులకు కరెంట్ అఫైర్స్ సంబంధించి 2400 బిట్స్ తో కూడినటువంటి బుక్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని సాహితీ ఫౌండేషన్ చైర్మన్ రాముల కుమార్ తెలిపారు, ఇట్టి అవకాశాన్ని కరీంనగర్ జిల్లా సంబంధించిన నిరుద్యోగులు వినియోగించుకొని తమ జీవితాలను మలుపు తిప్పుకోవాలని తెలిపారు.

# కోరుట్ల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కోసం అల్పాహారం ప్రారంభం



**కోరుట్ల సెప్టెంబర్ 04 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో ప్రభుత్వ (గడి) ప్రైమరీ పాఠశాలలో సీఎం బ్రేక్ ఫాస్ట్(అల్పాహారం) ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించి, సీఎం రేవంత్ రెడ్డి ఎన్నో పథకాలను తీసుకువస్తున్నాడని ఆయన అన్నారు. ఇందులో భాగంగానే చిన్నారి విద్యార్థుల కోసం ఉదయం పూట అల్పాహారం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. అనంతరం పాఠశాల ఆవరణలో పాఠశాల సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మరియు మండల విద్యాధికారి నరేశం, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ గౌడ్, కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం, కాంగ్రెస్ నాయకులు పుప్పాల ప్రభాకర్, సంఘ లింగం, పెరుమాండ్ల సత్యనారాయణ, సరికెళ్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా

## ఎమ్మెల్సీ ఎల్. రమణ జన్మదిన వేడుకలు




**జగిత్యాల సెప్టెంబర్ 04 (ప్రజామంటలు):** ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణ జన్మదినం సందర్భంగా పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో పద్మశాలి సేవా సంఘ కార్యవర్గం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ లో బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. వాల్మీకి ఆవాసంలో పిల్లలకు భోజనం మరియు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో

## మట్టి విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



**జగిత్యాల సెప్టెంబర్ 04 (ప్రజామంటలు):** బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వినాయక చవితి పండగ పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణలో భాగంగా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ప్రతి సంవత్సరం గణేష్ చతుర్థి సందర్భంగా మట్టి వినాయక విగ్రహాలను ఉపయోగించాలని ప్రతి జిల్లాకు పంపిణి చేయడం జరుగుతుంది. జగిత్యాల జిల్లాకు 2000 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన విగ్రహాలతో చెరువులు కలుషితం కాకుండా మట్టి వినాయక విగ్రహాలను ఉపయోగించి చెరువులను సంరక్షించాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పిలుపునిచ్చారు. దీనికి సంబందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో. తెలంగాణ కాలుష్యం నియాత్ర మండల తరఫున ఈ. కనక జ్యోతి, అసిస్టెంట్ సహాయక శాస్త్రవేత్త కలెక్టరేట్ సూపరింటెండెంట్ డిడబ్ల్యు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జనగామలో ముదురు మొగుడు ముద్దుల పెళ్ళాం

## షాట్ ఫిలిం పార్ట్ 3 చిత్రీకరణ



**జనగామ సెప్టెంబర్ 04 (ప్రజామంటలు):** కల్చరల్ క్రియేటివ్ ఛానల్ జనగామ(సిసిసి జనగామ) జనగామ యూట్యూబ్ ఛానల్ లో ముదురు మొగుడు ముద్దుల పెళ్ళాం పార్ట్ 3 షాట్ ఫిలిం బుధవారం జనగామ జిల్లా పరిసర ప్రాంతాలలో చిత్రీకరణ చేశారు. ఒక మధ్యతరగతి కుటుంబంలో అమ్మాయి వివాహం కోసం తల్లిదండ్రులు పడే ఆరాటం పార్ట్3 ఈ షాట్ ఫిలింలో చిత్రీకరణ చేశారు. కథా రచన దర్శకత్వం విలేజీ శ్రీను, డిఒపి,ఎడిటింగ్ శ్రీకాంత్ నాయక్, కెమెరా అసిస్టెంట్ భాను, నిర్మాతలు జి. కృష్ణ, నటినటులు యూట్యూబ్ నటినటులు విలేజీ శ్రీను, ప్రియా శర్మ, జి.కృష్ణ, అయిలా సోమనర్సింహచారి, కొట్టె శ్రీలత, లగిశెట్టి ప్రభాకర్, గొలుసుల ఎల్లయ్య, చిలుమోజు దక్షిణామూర్తి, మల్యాల జనార్దన చారి, అయిలా శంకర్, సంగొజు సాయికుమార్, అంబాల శ్రీనివాసగౌడ్ తదితరులు నటించారు. కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి చక్కని సందేశాన్ని ఇచ్చారు. ఈ ఛానల్ లో తొలిసారిగా విడుదల చేసిన ఈ షాట్ ఫిలిం పార్ట్ 1,2 కు విశేషమైన ఆదరణ స్పందన వస్తుందని, అలాగే ఈ పార్ట్ 3 ను కూడా అందరు వీక్షించాలని, లైక్, కామెంట్, షేర్ చేయాలని, తప్పకుండా ఛానల్ ను సబ్స్క్రయిబ్ చేసుకోవాలని కార్యనిర్వాహకులు జి.కృష్ణ కోరారు.

# జోరుగా అక్రమ రవాణా రేషన్ బియ్యం దందా



**వేలేరు సెప్టెంబర్ 04 (ప్రజా మంటలు) :** వేలేరు మండలం మాల్లికుదుర్ల గ్రామంలో అక్రమంగా రేషన్ బియ్యం దందా జరుగుతుందని అధికారులకు సమాచారం ఇచ్చిన పట్టించుకుంటలేరని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు జిల్లా అధికారులు పట్టించుకోని అక్రమ రేషన్ బియ్యం మాఫియా పై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## ఎమ్మెల్సీ ఎల్ రమణ పుట్టినరోజు వేడుకలు



**జగిత్యాల సెప్టెంబర్ 04 (ప్రజా మంటలు) :** పట్టణ టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎల్ రమణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మధ్యాహ్నం 1 గంటలకు స్థానిక భక్త మార్కండే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం శ్రీ వాల్మీకి ఆవాసం లో పిల్లలకు భోజనం మరియు పండ్ల పంపిణీ అలాగే జిల్లా టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ షాకుతో 13 గొర్రెలు మృతి
## పేద రైతును ఆదుకున్న టీడీఎఫ్ ప్రతినిధులు






**సికింద్రాబాద్, సెప్టెంబర్ 04 ( ప్రజామంటలు) :** నిరుపేదలకు ఏదైనా అవసరం ఉంటే అక్కడ తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం ఉంటుందని టీడీఎఫ్ ఇండియా అధ్యక్షుడు మట్ట రాజేశ్వర్ రెడ్డి అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం ఆవునూరుకు చెందిన పేద రైతు బత్తుల మల్లేశం కు చెందిన 13 గొర్రెలు ఇటీవల కరెంట్ షాక్ తో చనిపోయాయి. జీవనోపాధి కోల్పోయిన అతడిని ఆదుకునేందుకు టీడీఎఫ్ యూఎస్ఏ మాజీ అధ్యక్షుడు డాక్టర్ దివేష్ అని రెడ్డి పదివేల తక్షణ సాయం అందజేశారు.

## కోరుట్ల పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘ కార్యవర్గ సభ్యునికి సన్మానం



**కోరుట్ల సెప్టెంబర్ 04 (ప్రజామంటలు) :** కోరుట్ల పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలుపొందిన ఎక్కల్ దేవి రాంచంద్రంను వారి వంశీయులు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా రామచంద్రం మాట్లాడుతూ కుల సంఘం ఎన్నికలలో నన్ను అత్యధిక మెజారిటీతో గెలుపొందిన నా పద్మశాలి కుల బాంధవులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటినుండి పద్మశాలి సంఘం మరియు దేవాలయ కమిటీ అభివృద్ధికి నా శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## జనగామలో వాసవి వారోత్సవాలు




**జనగామ సెప్టెంబర్ 04 (ప్రజామంటలు) :** వాసవి వనిత క్లబ్ గెలాక్సీ క్లబ్, వాసవి క్లబ్ ఫౌండేషన్ ఆర్ సి గుప్తా జయంతి సందర్భంగా మన ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఆర్ రవిచంద్రన్ ఆదేశానుసారము వాసవి వారోత్సవాలు సందర్భముగా ఏకశిల డిగ్రీ కాలేజీ లో బ్లడ్ క్యాంప్, రాజరాజేశ్వరి వృద్ధాశ్రమం, వర్ధన్ ఆశ్రమంలో పులిహోర బ్రేడ్ పాకెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ పుసనాల శ్రీవల్లి, సెక్రటరీ గదే పావని ట్రెజరర్ బజ్జూరి పావనీ గార్లు ను గవర్నర్ భానురి నరసింహలు, రీజియన్ చైర్మన్ శుభోద్ గుప్తా, మహంకాళి ఉమామహేశ్వర్, గంధ వేణు అయిత శ్రీకాంత్ అభినందించారు.

# గురుకులాల్లో తొలగించిన సిబ్బందిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలి
## -టీజీపీఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్



**జమ్మికుంట సెప్టెంబర్ 04 (ప్రజా మంటలు) :** గత ఐదు నుండి పది సంవత్సరాలుగా తెలంగాణ ఎస్సీ గురుకులంలో పనిచేస్తున్నటువంటి అధ్యాపక, అధ్యాపకేతర ఉపాధ్యాయులను తొలగించినట్లు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల సెక్రటరీ డాక్టర్ వి ఎస్ అలుగు వర్షిని తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ (టీజీపీఏ) నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా టీజీపీఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ ప్రభు మాట్లాడుతూ.... గత పది సంవత్సరాలుగా సుమారు 6000 మంది ఔట్సోర్సింగ్, పార్ట్ టైం, గెస్ట్ ఫ్యాకల్టీ, వ్యాయామ ఉపాధ్యాయులు, అసిస్టెంట్ కేర్ టేకర్ లు మా బిడ్డలకు నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం, నాణ్యమైన భోజనం, అందేలా కృషి చేసి వారి త్యాగాలను విద్యార్థిని విద్యార్థులకు నీతి నిజాయితీ ప్రేమతో కూడిన సేవలను అందించిన వారికి గత నెలలుగా జీతాలు ఇవ్వకుండా వాడుకొని వదిలేయడం సమంజసం కాదు అని అన్ని అర్హతలతో పాటు ఇంత కాలం పనిచేసిన అపారమైన అనుభవం ఉన్న వారిని మళ్లీ కౌన్సిలింగ్ ఆధారంగా నోటిఫికేషన్ జారీ చేసి తీసుకోవడం ఏంటి అని ఎద్దేవ చేశారు. సెక్రటరీ అలుగు వర్షిని ఐఏఎస్ పదవి బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి గతంలో ఉన్నటువంటి నాణ్యమైన విద్యా విధానాలు అన్నింటిని తుంగలో తొక్కుతూ తమకు ఇష్టం వచ్చిన రీతిలో వ్యవహరిస్తూ విద్యార్థిని విద్యార్థులకు అంధకారంలో నెట్టేస్తుందని మండిపడ్డారు. ఎస్సీ గురుకులాలలో బ్రహ్మకుమారి సంస్థచే విద్యార్థిని విద్యార్థులకు సైకాలజీ క్లాసులు నడిపించాలని ఒప్పందాన్ని వెంటనే రద్దు పరచి, శాస్త్రీయబద్ధమైన అర్హులైన సీనియర్ సైకాలజీ ఉపాధ్యాయులచే సైకాలజీ క్లాసులు ఇప్పించాలని డిమాండ్ చేశారు. నిరుపేద విద్యార్థులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే నిరంకుశ వ్యతిరేక విద్యా విధానాన్ని ప్రవేశపెడుతున్న సాంఘిక సంక్షేమ గురుకులాల కార్యదర్శి డాక్టర్ అలుగు వర్షిణి ణీ వెంటనే విధుల్లో నుండి తప్పించి విద్యార్థినీ విద్యార్థులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. లేనిచో రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి గురుకులాల చదివే విద్యార్థుల తల్లిదండ్రులను ఏకం చేసి ప్రభుత్వంపై ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుడిసె పవన్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, నిజనిర్ధారణ కమిటీ కన్వీనర్ దారా మధు తదితర రాష్ట్ర , జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమం సజావుగా నిర్వహించాలి
## గణేష్ చతుర్థి, మిలాద్-ఉన్-నబీ పండుగలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి
## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ సెప్టెంబర్ 04 (ప్రజామంటలు) :** గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ముందస్తు కార్యాచరణతో ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, జనగామ, ఘనపూర్ (స్టేషన్) ఆర్డీఓలు కొమురయ్య, వెంకన్న, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, ముస్లిం శాంతి కమిటీ సభ్యులతో గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనం కార్యక్రమాలపై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 7వ తేదీన వినాయక చవితిని పురస్కరించుకొని... జిల్లాలో మొత్తం 781 చెరువులు ఉన్నాయని, దాదాపుగా జిల్లాలో 1200 గణేష్ ప్రతిమల నిమజ్జనం జరుగుతుందని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా కంట్రోల్ రూంను ఏర్పాటు చేయాలని, ఈ 9 రోజులు షిఫ్టుల వారీగా పని సమయాలను కేటాయించాలని మునిసిపల్ కమిషనర్ కు సూచించారు. నిమజ్జనం రోజు మద్యం దుకాణాలు తెరవరాదని, అమ్మకాలు చేపట్టరాదని, నిబంధనలను ఎవరైనా అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారికి సూచించారు. డివిజనల్ స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి, ఉత్సవ కమిటీ సభ్యులకు అవగాహన కల్పించాలని ఆర్డీఓలకు సూచించారు. నిమజ్జనంలో పాల్గొనే గజ ఈతగాళ్లకు ఒకే రకమైన టీ-షర్టులను ఏర్పాటు చేయాలని మత్స్య శాఖ అధికారికి సూచించారు. నీటిపారుదల శాఖ అధికారులు చెరువులు, కుంటలు, రిజర్వాయర్ ల వద్ద పరిరక్షణకు సిబ్బందికి విధులు కేటాయించాలన్నారు. అగ్నిమాపక, విద్యుత్ శాఖ అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. వైద్య శాఖ అధికారులు నిమజ్జనం రోజు హెల్త్ క్యాంపు లను ఏర్పాటు చేయాలని సూచించారు. గణేష్ ఉత్సవాల నిర్వహణ కోసం విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు పోలీస్, (ఉచిత విద్యుత్ కోసం )విద్యుత్ శాఖల ముందస్తు అనుమతులు పొందాలన్నారు. అలాగే 9, 10, 11వ రోజులలో నిమజ్జనాలు ఎక్కువగా జరుగుతుండడంతో పోలీసు పోర్టల్ లో ఆయా రోజుల, సమయాల వివరాలను నమోదు చేయాలని, తద్వారా ప్రణాళికాబద్ధంగా నిమజ్జన కార్యక్రమాన్ని జరుపుకోవచ్చన్నారు. మహిళలు, చిన్నారులు జాగ్రత్త చర్యలు పాటించాలని, ప్రతి గణేష్ మండపం వద్ద కమిటీ వారు చెత్త డబ్బాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. నిమజ్జన సమయం లో అప్రమత్తంగా ఉండాలని, ఈ రెండు పండుగలను మంచిగా, కలిసిమెలిసి, భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. వినాయక ఉత్సవాల భద్రతకు సంబంధించి, పోలీసు, మునిసిపల్, అగ్ని మాపక శాఖ, నీటి పారుదల శాఖ, వైద్య శాఖ, విద్యుత్, తదితర శాఖల అధికారులు, సిబ్బందితో కలిసి సమన్వయంగా పనిచేస్తూ, ఉత్సవ కమిటీ సభ్యులు, ముస్లిం శాంతి కమిటీ సభ్యుల సహకారాలతో శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమం, మిలాద్-ఉన్-నబీ పండుగలను సజావుగా జరుపుకునేలా చూడాలని తెలిపారు. ఈ సమన్వయ సమావేశంలో జనగామ, వర్ధన్నపేట, ఘనపూర్ స్టేషన్ ఏసీపీలు పార్థసారధి, నర్సయ్య, భీమ శర్మ, విద్యుత్ ఎస్ఈ వేణుమాధవ్, డీపీఓ స్వరూప, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సంబంధిత శాఖల అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, ముస్లిం శాంతి కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులుక్యాంపుకై మీసేవ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకోవాలి

**జనగామ సెప్టెంబర్ 04 (ప్రజామంటలు) :** దివ్యాంగులు సదరం క్యాంపు లో పాల్గొనేందుకు మీసేవ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎన్. వసంత తెలిపారు. సదరన్ క్యాంపులో మీసేవ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకునే వారికి రెన్యువల్స్ 65 ఉన్నాయన్నారు. ఈనెల 17, 19, 24, 26 తేదీలలో ఆర్థోపెడిక్ 40 ఉన్నాయని, అలాగే ఈనెల 20 తేదీన దృష్టిలోపం కు సంబంధించి రెన్యువల్సు 5 ఉన్నాయని, అదేవిధంగా 27వ తేదీన వినికిడి లోపంతో ఉన్నవారికి 20 ఉన్నట్లు తెలిపారు. రెన్యువల్ చేసుకునే వికలాంగులకు 6 తేదీ శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు మీ సేవలో సదరం స్లాట్ బుకింగ్ అందుబాటులో ఉంటుందన్నారు. వికలాంగులు కొత్తవారికి మీ- సేవలో స్లాట్ బుకింగ్ నిరంతర ప్రక్రియని, అందుబాటులో ఉన్న మీ-సేవ కేంద్రాలలో స్లాట్ బుకింగ్ ప్రతిరోజు ఉంటుందన్నారు. ఈనెల 10,12,17,19,24,26 తేదీలలో ఆర్థోపెటిక్ కొత్తవారు 420 కి, అదేవిధంగా ఈనెల 20వ తేదీన దృష్టిలోపం ఉన్నవారు 35 మంది, 27వ తేదీన వినికిడి లోపం ఉన్నవారు 40 మంది, మొత్తం 495 మంది దివ్యాంగులు కొత్తవారు, వెయిటింగ్ లిస్టులో ఉన్నవారు మీసేవ ద్వారా సదరం స్లాట్ బుక్ అయిన అనంతరం వారి మొబైల్ కు మెసేజ్ వస్తుందని ఆయా తేదీలలో సదరం క్యాంపు జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, జనగామ లో హాజరు కాగలరని కోరనైనది. స్లాట్ బుకింగ్ చేసుకున్నవారు మీ సేవ రసీదు తో పాటు ఆధార్ కార్డు, ఫోటో, వైద్యుల రిపోర్టు ,ఎక్రేలు వంటివి వెంట తెచ్చుకోవాలన్నారు. అనర్హులైన వికలాంగులు ప్రస్తుత వాస్తవ వికలాంగత్వాన్ని వైద్యుల దృష్టికి తీసుకువచ్చి అప్పిలేట్ కొరకు ప్రభుత్వ జనరల్ హాస్పటల్ జనగామ లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## 'హైడ్రా'పై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు

- హైదరాబాదులో అక్రమ నిర్మాణాలను కూల్చేస్తున్న హైడ్రా
- బుడమేరు గురించి మాట్లాడుతూ హైడ్రా ప్రస్తావన తెచ్చిన పవన్
- హైడ్రాతో సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్నది రైటేనని వెల్లడి



**అమరావతి (ప్రజా మంటలు) :** ఇటీవల కాలంలో ఎక్కువగా వినిపిస్తున్న పేరు హైడ్రా. హైదరాబాదులో అక్రమ నిర్మాణాల అంతు తేల్చుతున్న ఈ వ్యవస్థ, కబ్జాదారుల పాలిట సింహస్వప్నంలా మారింది. తాజాగా, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విజయవాడ వరదలకు కారణమైన బుడమేరు గురించి మాట్లాడుతూ హైడ్రా ప్రస్తావన తీసుకువచ్చారు. "బుడమేరు పరీవాహక ప్రాంతం అంతా ఇళ్లు కట్టేశారు. ఈ విషయంలో సంబంధింత యంత్రాంగానికి, మున్సిపాలిటీకి, పంచాయతీలకు రెస్పాన్సిబిలిటీ ఉంది. హైడ్రా వంటి వ్యవస్థను తీసుకువచ్చి వీటన్నింటినీ తొలగించవచ్చు. కానీ కొన్ని సమస్యలు వస్తాయి. హైదరాబాద్ లో చెరువులు, నదీ పరీవాహక ప్రాంతాల్లో ఇళ్లు కట్టడం చూశాను. ఇబ్బందులు రావా అనుకునేవాడ్ని! అన్నీ కట్టేసిన తర్వాత కూల్చేయడం కాదు... ఇలాంటి వాటిని ముందే నివారించేలా చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా అధికారులు వాళ్ల బాధ్యతను వాళ్లు నిర్వర్తించాలి. ఇప్పుడు రేవంత్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా వచ్చాక అక్రమ నిర్మాణాలను కూలగొట్టేస్తామంటున్నారు. ఆయన చేస్తున్నది రైటే. అయితే మనం కూడా ఇలాగే వ్యవహరించాలంటే... అనేక సామాజిక సమస్యలు, సామాజిక ఉద్రిక్తతలు తలెత్తే అవకాశం ఉంది. దీని గురించి ఆలోచించాల్సిన అవసరం ఉంది" అని పవన్ కల్యాణ్ వివరించారు.

## మేడారం ప్రాంతంలో టోర్నడో
## బీభత్సంపై స్పందించిన మంత్రి సీతక్క

- అడవిలో సుడిగాలి రావడంతో వృక్ష సంపద నేలకొరిగిందన్న మంత్రి
- వేలసంఖ్యలో వృక్షాలు నేల కూలిన ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశం
- మేడారం అమ్మవార్ల దయతో సుడిగాలి గ్రామాల్లో రాలేదన్న మంత్రి



**హైదరాబాద్ (ప్రజా మంటలు) :** ములుగు జిల్లాలో టోర్నడో బీభత్సంపై మంత్రి సీతక్క స్పందించారు. అడవిలో సుడిగాలి రావడంతో ఎంతో వృక్ష సంపద నేలకొరిగిందని, కానీ ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం అదృష్టమన్నారు. ములుగు అటవీ ప్రాంతంలో 500 ఎకరాల్లో చెట్లు నేలకూలడంపై మంత్రి ఇవాళ తెలంగాణ సచివాలయం నుంచి పీసీసీఎఫ్, డీఎఫ్ఓ, స్థానిక అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. వేల సంఖ్యలో వృక్షాలు నేల కూలిన ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రెండు రోజుల క్రితమే చెట్లు నెలకొరిగిన ప్రాంతాన్ని సందర్శించినప్పటికీ, ఈ స్థాయిలో వేలాది చెట్లు కూలిపోయినట్టు ఊహించలేదన్నారు. జరిగిన నష్టాన్ని డ్రోన్ కెమెరాల సాయంతో అంచనా వేసే క్రమంలో జరిగిన విధ్వంసం బయటపడిందని తెలిపారు. ఘటన ప్రాంతాన్ని సందర్శించి పీసీసీఎఫ్ నివేదిక సిద్ధం చేస్తున్నారని తెలిపారు. అడవిలో సుడిగాలి వచ్చినప్పటికీ ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం అదృష్టమన్నారు. ఈ సుడిగాలి గ్రామాల్లో సంభవించి ఉంటే కనుక పెను విధ్వంసం జరిగి ఉండేదన్నారు. సమక్క, సారలమ్మ తల్లుల దయ వల్లే సుడిగాలి ఊర్ల మీదకు మళ్లలేదన్నారు. ఆ అమ్మవార్ల దీవెనతోనే ప్రజలు సురక్షితంగా బయటపడ్డారని తెలిపారు. చెట్లు నేలకూలడంపై కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రత్యేక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రం నుంచి ప్రత్యేక బృందాలను పంపించి పరిశోధన జరిపించి కారణాలు గుర్తించేలా చొరవ తీసుకోవాలన్నారు. మరలా చెట్లు పెంచేలా ప్రత్యేక నిధులు మంజూరు చేయించాలన్నారు.

